అద్భుతమైన వాస్తు కళ గల చారిత్రాత్మక దేవాలయం వేయి స్తంభాల గుడి




# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

విద్యార్థులకు నేరాలపై అవగాహన కల్పించిన మట్వాడ పోలీసులు




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 300 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శుక్రవారం 24 అక్టోబర్ 2025


# ఇద్దరు పిల్లల నిబంధన రద్దు

## తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం..


ఇద్దరి కన్నా ఎక్కువ పిల్లలున్నా స్థానిక ఎన్నికల్లో పోటీకి అర్హులే!

పంచాయతీరాజ్ చట్టంలో కీలక సవరణ దిశగా రేవంత్ సర్కారు

ఆర్డినెన్స్ ద్వారా చట్ట సవరణకు ఆమోదం

త్వరలో అమలులోకి రానున్న కొత్త విధానం






**హైదరాబాద్,అక్టోబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్) :**తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉన్న 'ఇద్దరు పిల్లల నిబంధన' ఎత్తివేతకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పంచాయతీరాజ్ చట్టం 2018లోని సెక్షన్ 21(3) తొలగించాలని కేబినెట్ నిర్ణయించింది. ఇప్పటికే పంచాయతీ రాజ్ చట్టం 2018లోని సెక్షన్ 21(3)ని సవరించే ఆర్డినెన్స్‌పై ఆ శాఖ మంత్రి సీతక్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతకం చేశారు.కేబినెట్ ఆమోదం పొందిన నేపథ్యంలో ఆర్డినెన్స్ బిల్లు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దగ్గరకు వెళ్లనుంది. గవర్నర్ ఈ బిల్లును ఆమోదిస్తే వచ్చే గ్రామీణ స్థానిక ఎన్నికల్లో ఇద్దరికి మించి పిల్లలు ఉన్నవారు మిగతాది 2లో...

# అందరూ కలసికట్టుగా ప్రచారం చేయండి



- భారీ మెజార్టీతో.. సునీత గెలవాలి
- వచ్చే 15 రోజులు కీలకం
- ఎర్రవల్లి ఫామ్ హౌస్లో కీలకనేతలతో భేటీ
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం వ్యూహంపై చర్చ

**హైదరాబాద్,అక్టోబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్) :** రాబోయే 15 రోజులే కీలకమ ని, నేతలందరూ అందర్శిన మన్వయం చేసుకుంటే ఎన్నికల ప్రచారాన్ని తీవ్రతరం చేయాలని గులాబీ దళపతి కేసీఆర్ పార్టీ నేతలకు సూచించారు. పార్టీ అభ్యర్థి మాగంటి సునీతను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేప థ్యంతో కేసీఆర్ ఎర్రవల్లిలో పలువురు పార్టీ నేతలతో గురువారం సమావేశమ య్యారు. మాజీ మంత్రులు హరీశ్ రావు, జగదీశ్ రెడ్డి, ఎర్రబెల్లి దయాక రావు. మిగతాది 2లో...

# వీడిన ఉత్కంఠ..

## బీహార్ మహాకూటమి ముఖ్యమంత్రి అభ్యర్థిగా తేజస్వి యాదవ్



సీట్ల పంపకాలపై ఆర్జేడీ, కాంగ్రెస్ మధ్య వీడిన ప్రతిష్టంభన

రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గెహ్లాట్ అధికారిక ప్రకటన

కూటమిలో ఆర్జేడీకి 143 అసెంబ్లీ స్థానాలు ఖరారు

డిప్యూటీ సీఎం అభ్యర్థిగా ముఖేశ్ సహానీ పేరు ప్రకటన

కాంగ్రెస్ అధిష్ఠానం జోక్యంతో వివాదానికి తెర

**న్యూఢిల్లీ, 23 (పిసిడబ్ల్యూ న్యూస్) :** బీహార్ రాజకీయాల్లో గత కొన్ని వారాలుగా కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడింది. రానున్న అసెంబ్లీ ఎన్నికల కోసం ప్రతిపక్ష 'మహాఘటబంధన్' (మహా కూటమి) తన ముఖ్యమంత్రి అభ్యర్థిని అధికారికంగా ప్రకటించింది. ఆర్జేడీ యువనేత తేజస్వి యాదవ్ నాయకత్వంలోనే కూటమి ఎన్నికల బరిలోకి దిగనుందని స్పష్టం చేసింది.

మిగతా 2లో..

# రేవంత్ పాలనలో దర్జాగా సెటిల్‌మెంట్లు

ఎవరికీ వచ్చినట్టు వారు దోచుకుంటున్నారు

కాంగ్రెస్ అవినీతిలో అధికారులు భాగస్వామ్యం కావొద్దు

సీఎం రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ ఆగ్రహం



**హైదరాబాద్,అక్టోబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో కేవలం సెటిల్‌మెంట్లు తప్ప ఏమీ నడవడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. ఒక మంత్రి ఇంటికి టాస్క్ ఫోర్స్ పోలీసులను ముఖ్యమంత్రి పంపడం, నిందితుని స్వయంగా మంత్రి తన కారులో తీసుకొని మాయమైపోవడం ఎప్పుడూ చూడలేదు. మిగతా 2లో...

# గ్రూప్-1 పరీక్షను రద్దు చేయించండి

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి కవిత లేఖ

నియామకాల్లో రాష్ట్రపతి ఉత్తర్వులను ఉల్లంఘించారని ఆరోపణ




# గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా తెలంగాణ

## ఐటి శాఖమంత్రి శ్రీధర్‌బాబు



**హైదరాబాద్,అక్టోబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తెలంగాణను గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ఐటి శాఖమంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. మెల్‌బోర్న్‌లో ఆస్ట్రేలియా లైఫ్ సైన్సెస్ అత్యున్నత నిర్ణాయక సంస్థ 'ఆస్ బయోటెక్' నిర్వహించిన సదస్సులో శ్రీధర్‌బాబు కీలకోపన్యాసం చేశారు మిగతా 2లో..

# మంత్రితో వివాదం.



## - తెలంగాణ ఐఏఎస్ రాజీనామా

- ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సయ్యద్ అలీ ముర్తజా రిజ్వీ స్వచ్ఛంద పదవీ విరమణ
- మంత్రి జూపల్లి కృష్ణారావుతో లిక్కర్ హెూలోగ్రామ్ టెండర్లపై తీవ్ర విభేదాలు
- రిజ్వీ వీఆర్ఎస్‌ను తిరస్కరించాలంటూ సీఎస్‌కు మంత్రి జూపల్లి లేఖ
- మంత్రి అభ్యంతరాలను పట్టించుకోకుండా వీఆర్ఎస్‌ను ఆమోదించిన ప్రభుత్వం
- రిజ్వీ స్థానంలో ఎం. రఘునందన్ రావుకు పూర్తి అదనపు బాధ్యతలు

**హైదరాబాద్,అక్టోబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తెలంగాణ ప్రభుత్వంలో ఒక సీనియర్ ఐఏఎస్ అధికారికి, మంత్రికి మధ్య జరిగిన తీవ్ర వివాదం ఆయన స్వచ్ఛంద పదవీ విరమణకు (వీఆర్ఎస్) దారితీసింది. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో తలెత్తిన విభేదాల కారణంగా వాణిజ్య పన్నులు, ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శిగా పనిచేస్తున్న సయ్యద్ అలీ ముర్తజా రిజ్వీ బుధవారం తన పదవికి వీఆర్ఎస్ తీసుకున్నారు. నిజాయతీపరుడైన అధికారిగా పేరున్న రిజ్వీ, వ్యక్తిగత కారణాలతోనే పదవీ విరమణ చేస్తున్నట్లు పేర్కొన్నప్పటికీ, మిగతా 2లో..

# నవంబర్ 1 నుంచి కొత్త నామినేషన్ రూల్స్..

## మారనున్న బ్యాంకు నిబంధనలు ఇవే!

నవంబర్ 1 నుంచి అమల్లోకి రానున్న కొత్త బ్యాంకింగ్ నామినేషన్ నిబంధనలు

ఖాతాదారులు నలుగురి వరకు నామినీలను నియమించుకునే అవకాశం

నామినీలకు ఎంత వాటా ఇవ్వాలో కూడా నిర్ణయించుకునే వెసులుబాటు




# తక్షణ సహాయ చర్యలు


వర్ష ప్రభావిత జిల్లాలకు నిధుల విడుదల...

దుబాయ్ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు

అక్కడి నుంచే భారీ వర్షాలపై సమీక్ష

తక్షణమే విడుదల చేయాలని అధికారులకు ఆదేశం

మంత్రులు, సీఎస్, కలెక్టర్లతో సీఎం టెలీకాన్ఫరెన్స్



**హైదరాబాద్,అక్టోబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్) :**రాష్ట్రంలో పలు జిల్లాలను భారీ వర్షాలు ముంచెత్తుతున్న నేపథ్యంలో, ముఖ్య మంత్రి చంద్రబాబు విదేశీ పర్యటనలో ఉన్నప్పటికీ పాలనను పరుగులు పెట్టించారు. దుబాయ్ నుంచే ఉన్నతాధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి, తక్షణ సహాయక చర్యలకు కీలక ఆదేశాలు జారీ చేశారు. మిగతా 2లో..


# కేసుల వివరాలు తెలుసుకొని, దర్యాప్తు వేగవంతం చేయాలి

**ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ సేవా దృక్పథంతో పనిచేయాలి : జిల్లా ఎస్పీ రామ్నాథ్ కేకన్**




**మహబూబాబాద్ జిల్లా అక్టోబర్ 23(పి.సి.డబ్ల్యూ న్యూస్):** పోలీస్ కార్యాలయంలో ఈ రోజు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఆధ్వర్యంలో జిల్లా క్రైమ్ మీటింగ్ ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి జిల్లా పరిధిలోని అన్ని డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ జిల్లా వ్యాప్తంగా నమోదైన క్రిమినల్ కేసుల దర్యాప్తు పురోగతిని సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న కేసులు, మహిళా భద్రత, సైబర్ నేరాలు, అక్రమ రవాణాలు, గంజాయి నియంత్రణ చర్యలు, ప్రజా శాంతి భద్రత అంశాలపై సమగ్రంగా చర్చించారు. ప్రతి అధికారి నుండి వారి పరిధిలోని కేసుల వివరాలు తెలుసుకొని, దర్యాప్తు వేగవంతం చేయాలని, న్యాయం జరుగేలా ప్రతి కేసును శాస్త్రీయ ఆధారాలతో పూర్తి చేయాలని ఎస్పీ ఆదేశించారు. అలాగే, చట్టం అమలు పరంగా కఠినంగా ఉండడమే కాకుండా, ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ సేవా దృక్పథంతో పనిచేయాలని సూచించారు. ఇటీవల జిల్లాలో రైతుల కోసం నిర్వహించిన యూరియా పంపిణీ కార్యక్రమం విజయవంతంగా, ప్రశాంతంగా జరిగేలా కృషి చేసిన పోలీస్ అధికారులకు మెమెంటో శాలువా కప్పి ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ అభినందనలు పోలీస్ స్టేషన్ లో ఉన్న ప్రతిఒక్కరికి వర్తిస్తుందని అన్నారు. ఈ సందర్భంలో విధుల్లో క్రమశిక్షణ, సమన్వయం, నిబద్ధతతో పాల్గొన్న అధికారుల పాత్రను ప్రశంసిస్తూ, మహబూబాబాద్ జిల్లా పోలీస్‌కు రాష్ట్రస్థాయిలో పేరు తెచ్చినందుకు అభినందించారు. క్రైమ్ మీటింగ్ అనంతరం, కోర్ట్ డ్యూటీ లో అద్భుతంగా పనిచేసిన సీడో సిబ్బందికి ప్రశంసా పత్రాలను ఎస్పీ స్వయంగా అందజేశారు. విధుల్లో చూపిన నిబద్ధత, సమయపాలన, న్యాయ వ్యవస్థతో సమన్వయం చూపినందుకు అధికారులను ప్రోత్సహిస్తూ, ఇతర సిబ్బందికి స్ఫూర్తిదాయకంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనంగా డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, వివిధ యూనిట్‌ల ఇన్‌చార్జ్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల మన్ననలు పొందుతున్న స్పందనశీల నాయకుడు మాజీ కౌన్సిలర్ పూర్ణచారి



**పరకాల, అక్టోబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల పట్టణం 9వ వార్డులో ప్రజల సమస్యలకు అండగా నిలుస్తూ సేవా మూర్తిగా పేరుపొందిన మాజీ కౌన్సిలర్ పూర్ణచారి మరోసారి తన ప్రజా నిబద్ధతను చాటుకున్నారు. మా కాలనీలో స్ట్రీట్ లైట్ బల్బ్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిసిన వెంటనే, పూర్ణచారి తక్షణ స్పందనతో 48 గంటలలోపే కొత్త బల్బ్ అమర్చించేవిధంగా చర్యలు చేపట్టారు. ప్రజల కష్టాలు తనవిగా భావించి ఎప్పుడూ ముందుండి సేవలందించే పూర్ణచారి ప్రజల మనసుల్లో విశ్వాసాన్ని నింపిన నాయకుడు. ఆయన సానుకూల దృష్టి, వేగవంతమైన స్పందన ప్రజలకు నచ్చే నాయకత్వానికి నిదర్శనం. స్థానికులు పూర్ణచారి సేవా తపనను ప్రశంసిస్తూ, “ప్రజల పక్కనే ఉండే నాయకుడు అంటే పూర్ణచారే!” అంటూ కృతజ్ఞతలు తెలిపారు.

# నాలుగవ తరగతి విద్యార్థికి బ్రెయిన్ స్ట్రోక్

- క్లాస్ రూమ్ లోనే కుప్పగూలిన చిన్నారి
- హనుమకొండ తేజస్వి పాఠశాలలో ఘటన
- తల్లిదండ్రుల ఆందోళన
- నెల రోజుల క్రితం ఇదే పాఠశాలలో గుండె పోటుతో విద్యార్థి మృతి



**హన్మకొండ,అక్టోబర్ 23(పి.సి.డబ్ల్యూ న్యూస్):** విషాద ఘటన నాలగవ తరగతి విద్యార్థి బ్రెయిన్ స్ట్రోక్ తో మృతి చెందాడు ఈ ఘటన హనుమకొండ లోని తేజస్వి పాఠశాలలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే హనుమకొండ గుండ్ల సింగారానికి చెందిన సుజిత్ ప్రేమ్ తేజస్వి స్కూల్ లో నాలుగవ తరగతి చదువుతున్నాడు గురువారం స్కూల్ కి వచ్చిన విద్యార్థి తరగతి గదిలో కుప్ప కూలి పోయాడు ఉపాధ్యాయులు ఆసుపత్రికి తరలించగా బ్రెయిన్ స్ట్రోక్ రావడం తో విద్యార్థి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. అయితే స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే తమ కొడుకు చనిపోయాడు అంటూ తల్లి దండ్రులు విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళనకు దిగారు స్కూల్ పై బోర్డు ధ్వంసం చేశారు దీంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు ఇదిలా ఉంటే నెలరోజుల కిందట ఒక విద్యార్థి ఆడుకుంటూ కిందపడి గుండె పోటుతో చనిపోయాడు ఈ ఘటన కండ్ల ముందు కదలాడు తుండగానే మరో విద్యార్థి మరణించడం తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘటనపై పూర్తి విచారణ జరిపి న్యాయం చేయాలని సుజిత్ ప్రేమ్ తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.



# స్థానిక సంస్థ ఎన్నికల్లో యువతకు పెద్దపీట వేస్తాం

- ముఖ్యమంత్రి సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి



**ఆత్మకూర్,అక్టోబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** యువతతోనే కాంగ్రెస్ పార్టీకి బంగారు భవిష్యత్తు ఉంటుందన్న విషయం అధిష్టానం గుర్తించిందని ముఖ్యమంత్రి సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాదులోని వేం నరేందర్ రెడ్డి నివాసంలో పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ మర్యాదపూర్వకంగా కలిసి యువత సమస్యలను వివరించారు. యూత్ కాంగ్రెస్ నేతలకు ముఖ్యమంత్రి ప్రత్యేక గుర్తింపు ఇస్తున్నారు మీరు పార్టీ అభివృద్ధికి కోసం మరింత కృషి చేయాలని వేం నరేందర్ రెడ్డి సూచించారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ నేతలకు స్థానం కల్పిస్తామని ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. మీకు ఎలాంటి అవసరం వచ్చిన మేము అండగా ఉంటాం . యువత స్థానిక సంస్థ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం పాటుపడాలన్నారు. యువతకు అన్ని విధాలుగా అండగా నిలిచేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని భరోసానిచ్చారని మాదాసి శ్రీధర్ తెలిపారు. అనంతరం గాంధీభవన్లో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తో కల్వకుంట్ల కెసిఆర్ కుటుంబ అవినీతిని వివరిస్తూ ప్రెస్మీట్లో పాల్గొన్నారు.

# పరకాల పట్టణ మహా రుద్రయాగ శాల ఏర్పాట్లు పర్యవేక్షించిన మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ



**పరకాల, అక్టోబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల పట్టణంలో నవంబర్ 3న జరగబోయే మహా రుద్రయాగం ఏర్పాట్లను గురువారం ప్రత్యక్షంగా పరిశీలించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ యాగశాల నిర్మాణ పనులు, వేదిక ఏర్పాటు, భక్తుల కోసం సౌకర్యాలు వంటి అన్ని అంశాలను సోదా రామకృష్ణ సమీక్షించారు. నిర్వాహకులతో మాట్లాడి పనులు సమయానికి పూర్తి కావాలని సూచించారు. పట్టణంలో జరిగే ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రజా భాగస్వామ్యం పెరగడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. సోదా రామకృష్ణ మాట్లాడుతూ “మహా రుద్రయాగం పరకాల ప్రజలకు ఆధ్యాత్మిక ఉత్సవం. ప్రతి ఒక్కరూ పాల్గొని యాగ విజయవంతం కావడానికి సహకరించాలని కోరుతున్నాను,” అని తెలిపారు. కుంకుమేశ్వర ఆలయ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, మహా రుద్రయాగ కమిటీ అధ్యక్షులు ఎర్రం లక్ష్మణ్, కో కన్వీనర్ గందె రవి, ఆముదాలపల్లి అశోక్ గౌడ్, ధర్మకర్త మండలి సభ్యులు సంధ్య సత్యనారాయణ, తోట రవి, కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి, నల్లెల్ల అనిల్ కుమార్, ఏకు రాజు, డీలర్ రాజేందర్ రెడ్డి, పావుశెట్టి అనిల్, వెంకట్‌లు పాల్గొన్నారు.

## అద్భుతమైన వాస్తు కళ గల చారిత్రాత్మక
# దేవాలయం వేయి స్తంభాల గుడి

**ఉత్తరప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ అరవింద్ కుమార్ , పంజాబ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ విశ్వజిత్ ఖన్నా.**









**హన్మకొండ,అక్టోబర్ 23(పి.సి.డబ్ల్యూ న్యూస్):** వరంగల్ లోని కాకతీయుల కళా సంపదను వీక్షంచ డానికి విచ్చేసిన ఉత్తరప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ అరవింద్ కుమార్ దంపతులు పంజాబ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ విశ్వజిత్ ఖన్నా దంపతులు హన్మకొండ, నక్కలగుట్ట లోని హరిత కాకతీయ హెూటల్ కు విచ్చేసినారు . ఈ సందర్భంగా గురువారం ఎన్పీడీసియల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ హన్మకొండ కలెక్టర్ స్నేహ శబరీష్ , వరంగల్ కలెక్టర్ సత్య శారదా జీడబ్ల్యుయంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయి పుష్ప గుచ్చము తో ఆహ్వానం పలికారు. మొదటగా ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్లు హన్మకొండలోని వేయి స్తంభాల గుడిని సందర్శించారు. పూజారులు మహా రుద్రాభిషేకం రుద్రేశ్వర స్వామివారికి జరిపించి , వేద పండితులచే ఆశీర్వచనం జరిపించారు. కాకతీయుల కళ చతురతను చూసి అబ్బురపడ్డారు. చైర్మన్లు ఇరువురు మాట్లాడుతూ కాకతీయుల సామ్రాజ కళాపిపాసాకు శిల్పుల పని తనానికి మచ్చుతునకగా భావితరాలకు నిలుస్తుందని పేర్కొన్నారు. ఇంతటి ప్రసిద్ధి గల కాకతీయుల వంశానికి చెందిన వేయి స్తంభాల గుడిని దర్శించుకోవడం సంతోష దాయకంగా ఉందన్నారు. అనంతరం భద్రకాళి భవాని మాత ఆలయాన్ని దర్శించుకున్నారు. భద్రకాళి ప్రధాన అర్చకులు శేషు పూర్ణకుంభ తో స్వాగతం పలికారు. భద్రకాళి ప్రధాన అర్చకులు శేషు ఆశీర్వచనం జరిపించారు. తదనంతరం వరంగల్ లోని ప్రసిద్ధి చెందిన ఓరుగల్లు కోటలో ఉన్న కాకతీయ కీర్తి తోరణాలు, ఏకశిల గుట్ట, గుండు చెరువు, ఖుష్ మహల్ ను సందర్శించారు. స్వయం భూశివాలయంలో పంచామృతం తో అభిషేకాలు నిర్వహించారు. అక్కడ ఉన్న గైడ్ సూర్య కిరణ్ వివరిస్తూ చరిత్ర ప్రకారం ఈ కోటకు మూడు ప్రాకారాలు ఉన్నాయని , ఆ ప్రాకారాల అవశేషాలు ఇప్పటికి కూడా చూడవచ్చని మొదటి ప్రాకారం మట్టితో చేసినది దీనిని ధరణి కోట అని పిలుస్తారని వివరించారు. ఇది 20 అడుగుల ఎత్తు ఉంటుందని రెండవ ప్రాకారములో ఉన్నది రాతి కోట గ్రానైటు రాళ్ళతో నిర్మితమైనదని గైడ్ చెప్పారు రాతి కోటకు పెద్ద పెద్ద ఏకశిలా రాతి ద్వారాలు ఉన్నాయని ఈ ద్వారాల ఎత్తు 30 అడుగులు ఉండి ఏకశిల నిర్మితమైనవి అని తెలిపారు. కోట ద్వారం మీద కీర్తి తోరణాలు ఉన్నాయని (పూర్ణ కుంభం వంటివి). ఈ కీర్తి తోరణాలు ఇప్పటి తెలంగాణ రాష్ట్ర ఆధికారిక చిహ్నంగా ఉన్నాయని చెప్పారు తదనంతరం చైర్మన్లు ఇరువురు మాట్లాడుతూ ఎంతో ఘన చరిత్ర గల వరంగల్ ను సందర్శించడం సంతోషంగా ఉందని కాకతీయులు నిర్మించిన స్మారక కట్టడాల్లో కోటలు, సరస్సులు, దేవాలయాలు, రాతి ద్వారాలు పర్యాటక ఆకర్షణగా ఉన్నాయని అన్నారు. ఎన్పీడీసియల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, జీడబ్ల్యుయంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయి శాలువ మెమొంటోతో ఇరువురిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వి. మోహన్ రావు, టి . మధుసూదన్, సి. ప్రభాకర్, హన్మకొండ ఎస్ ఈ పి. మధుసూదన్ రావు , వరంగల్ ఎస్ఈ కె. గౌతమ్ రెడ్డి, డి. ఈ లు సాంబరెడ్డి, మల్లికార్జున్, భాస్కర్, ఏ.డి. ఈ పి.మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.


# పత్రిక కార్యాలయంపై దాడి చేయడం సిగ్గుచేటు

- దాడి చేసిన వారిపై చట్ట రిత్యా చర్యలు తీసుకోవాలి
- అంబేద్కర్ యువజన సంఘం తీవ్రంగా ఖండిస్తుంది



**చిట్యాల అక్టోబర్ 23 (పీసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్యా మాట్లాడుతూ సమాజంలో ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానంగా వ్యవహరిస్తున్న పత్రికలు వరంగల్ జిల్లాలోని మడికొండలో నమస్తే తెలంగాణ పత్రికకార్యాలాయం పై. మరియు విలేకరులపై దాడి చేయడం సిగ్గుచేటని ఆవేదన వ్యక్తం చేశారు . ఈ దాడి సంఘటనను అంబేద్కర్ యువజన సంఘం తీవ్రంగా ఖండిస్తున్నాం. సమాజంలో ప్రజలకు తేలువనటువంటి సంఘటనలు. సమస్యలను చీకటి కోణంలో అంతర్గతంగా జరుగుతున్న వాటిని వెలికి తీసి వార్తా రూపంలో ప్రజలకు ప్రభుత్వానికి తెలియపరుస్తున్నటువంటి పత్రిక రంగంపై దాడి చేయడం అత్యంత దారుణం బాధాకరం. ఈ సంఘటనకు పాల్పడి దాడి చేసిన వారు ఎంతటి వారైనా వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. . ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య తెలియజేశారు

# విద్యార్థులకు నేరాలపై అవగాహన కల్పించిన మట్వాడ పోలీసులు



**హన్మకొండ,అక్టోబర్ 23(పి.సి.డబ్ల్యూ న్యూస్):** నగరంలోని మట్వాడా పోలీస్ స్టేషన్లో పోలీస్ ఫ్లాగ్ డే వారోత్సవాల్లో భాగంగా ఇన్స్పెక్టర్ ఎన్ కరుణాకర్ రావు ఆధ్వర్యంలో గురువారం మాంటిసోరి పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు ఓపెన్ హౌస్ మరియు నేరాలు, కేసుల గురించి అవగాహన కల్పించారు. పోలీస్ స్టేషన్ లో సన్నిహిత విధులు, కేసుల విచారణ, రికార్డుల నిర్వహణ, చిన్నపిల్లలపై లైంగిక వేధింపుల కేసుల విషయాల గురించి విద్యార్థుల్లో అవగాహన పెంపొందించారు. అలాగే పోలీసుల విధులు, డయల్ 100, కాల్181 , పోలీస్ స్టేషన్లో ఉండే లాకప్ మరియు ఇతరత్ర విషయాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది విద్యార్థులు, టీచర్స్, మరియు మట్వాడ ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్లు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


## గ్రీన్‌వుడ్ హైస్కూల్ విద్యార్థుల రైతు బజార్ సందర్శన



**హన్మకొండ,అక్టోబర్ 23(పి.సి.డబ్ల్యూ న్యూస్):** ఎన్.ఇ.పి.2020 అనుభవాత్మక విద్యా కార్యక్రమం భాగంగా, వరంగల్ హంటర్ రోడ్ గ్రీన్‌వుడ్ హై స్కూల్ విద్యార్థులు గురువారం హన్మకొండ రైతు బజార్ ను సందర్శించారు. ఈ సందర్శన ద్వారా విద్యార్థులు మార్కెట్ వ్యవస్థ, రైతుల కృషి, పంటల విక్రయ విధానం వంటి అంశాలను తెలుసుకున్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా విద్యార్థులు వినియోగ దారులలో ప్లాస్టిక్ వాడకాన్ని నిరుత్సాహ పరుస్తూ, పునర్వినియోగ బ్యాగ్‌ల వినియోగాన్ని ప్రోత్సహించే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వివిధ నినాదాలతో ప్లకార్డులు ప్రదర్శించి ప్రజల్లో చైతన్యం కల్పించారు. అదేవిధంగా విద్యార్థులు వివిధ కూరగాయల పేర్లు, వాటి ఆహారంలో ప్రాధాన్యత గురించి నేర్చుకున్నారు. ద్వారా విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, పర్యావరణ చైతన్యం, మరియు అనుభవాత్మక విద్యా విలువలు పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. పాఠశాల నిర్వహణ వారు విద్యార్థుల చురుకైన భాగస్వామ్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించ డానికి డైరెక్టర్లు భరద్వాజ్ నాయుడు, జి.ఎం. ప్రభు కుమార్, ప్రిన్సిపాల్ మంజులా దేవి, కో..ఆర్డినేటర్ రాజేశ్వరి ప్రోత్సాహం అందించారు. వైస్ ప్రిన్సిపాల్ శ్రీకాంత్ నేతృత్వం వహించగా, 2వ తరగతి ఉపాధ్యాయులు చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జిల్లా పురావస్తు పరిశోధనశాలను సందర్శించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య





**హన్మకొండ,అక్టోబర్ 23(పి.సి.డబ్ల్యూ న్యూస్):**వరంగల్ జిల్లా పురావస్తు పరిశోధన, ప్రదర్శనశాలను గురువారం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సందర్శించారు. అక్కడ ఉన్న శిలాశాసనాలు, విగ్రహాలు, శిల్పకళా సంపదను ఎంపీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ, వరంగల్ చరిత్ర, కాకతీయుల సంస్కృతి తెలంగాణ రాష్ట్రానికి గర్వ కారణమని పేర్కొన్నారు. ఈ ప్రాంతపు వారసత్వాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని ఎంపీ అన్నారు. జిల్లా పురావస్తు శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న సంరక్షణా పనుల గురించి ఎంపీ ఆరా తీశారు. పురాతన శిల్పకళ, కాకతీయ శిలా శాసనాలు తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి తెలియజేస్తున్నాయని, వీటి సంరక్షణ కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో మరిన్ని చర్యలు చేపట్టేలా కృషి చేస్తానని ఎంపీ డా.కడియం కావ్య స్పష్టం చేశారు. జిల్లా పురావస్తు అధికారులు ఎంపీకి వివిధ శిల్ప సంపద, ప్రాచీన నాణేలు, శాసనాల చారిత్రక నేపథ్యాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ బుజ్జి, మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శిశు గృహాలో ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

**హన్మకొండ,అక్టోబర్ 23(పి.సి.డబ్ల్యూ న్యూస్):**తెలంగాణ ప్రభుత్వం మహిళలు, పిల్లలు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ హనుమకొండ పరిధిలోని శిశు గృహాలో ఒప్పంద ప్రాతిపదికన నర్స్, చౌకిదార్ ఉద్యోగాల నియామకానికి అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి జె. జయంతి తెలియచేసారు.అర్హత, అనుభవం, వయసు, తదితర పూర్తి వివరాలకు హనుమకొండ సుబేదారిలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్), జీ1, జీ2 బ్లాక్ లో ఉన్న జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని, పూర్తి చేసిన దరఖాస్తులను సంబందిత ధృవ పత్రాలు జత చేసి ఈనెల ఇరవై నాలుగవ తేది నుంచి ముప్పై ఒకటవ తేది లోపు మా కార్యాలయంలో సమర్పించాలని, అర్హులైన మహిళా అభ్యర్థులను మౌఖిక పరీక్ష ద్వారా ఎంపిక చేస్తామని, నర్సు ఉద్యోగానికి 11,916/- లు, చౌకిదార్ కు 7944/- ల వేతనం చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఉద్యోగ ప్రకటనను ఎలాంటి కారణాలు తెలుప కుండ రద్దు చేసే పూర్తి అధికారం జిల్లా కలెక్టర్, కి కలదని జిల్లా సంక్షేమ అధికారి జె. జయంతి పేర్కొన్నారు.

## కొత్తపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజలో పాల్గొన్న సుడా చైర్మన్...

- అర్హులైన చివరి లబ్ధి దారుని వరకు ఇళ్లు మంజూరు చేస్తాం.
- ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యం.
- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి.







**కరీంనగర్ రూరల్,అక్టోబర్23(పీసీడబ్ల్యూ న్యూస్):** కొత్తపల్లి హవేలీ లో ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.కొత్తపల్లిలో మొత్తం 181 ఇళ్లు మంజూరు కాగా15 ఇళ్లకు నరేందర్ రెడ్డి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇంకా మిగిలిపోయిన అర్హులకు కూడా మంజూరు చేస్తామని స్థానిక నాయకులు వెంటనే మిగిలిపోయిన లబ్ధిదారుల జాబితా తయారు చేసి సంభందిత పత్రాలు ఇవ్వాలని సూచించారు.అర్హులైన చివరి లబ్ధిదారుని వరకు పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ దిలీప్ కుమార్, వార్డ్ ఆఫీసర్లు,అబ్దుల్ అలీ, నర్సయ్య,గడ్డం శ్రీనివాస్,దుబ్బసి కుమార్,చిల్క హనుమత్ రెడ్డి,ఎర్రం కనకరెడ్డి,యస్వడా రాజు,జేరిపోతుల వాసు, కుతటి శ్రీనివాస్, చింతల శ్రీనివాస్ రెడ్డి, బూసా వీరు, గున్నాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతపై రైతులు దృష్టి సారించాలి: మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి







**తిమ్మాపూర్,అక్టోబర్23(పీసీడబ్ల్యూ న్యూస్):** పంట దిగుబడిపైననే కాకుండా వాటి నాణ్యత విషయంలోనూ రైతులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.గురువారం తిమ్మాపూర్ మండలంలోని రేణిగుంట, కొత్తపల్లి, మక్తపల్లి, పర్లపల్లి, మొగిలిపాలెం, పోలంపల్లి గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ వరి ధాన్యాన్ని కళ్లాల నుంచి కొనుగోలు కేంద్రాలకు తరలించడానికి ముందు వాటిని ఎండలో ఆరబెట్టాలని, తేమ లేకుండా చూసుకోవాలన్నారు. నాణ్యత విషయంలో అధికారుల సూచనలు తప్పకుండా పాటించాలన్నారు. ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాల్లో డబ్బులను వేయడం జరుగుతుందన్నారు. రైతులకు మేలు చేకూర్చాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం మద్దతు ధర పెంచిందని ఆయన గుర్తు చేసారు. ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ.2389, సాధారణ రకానికి రూ.2369 మద్దతు ధర కల్పిస్తున్నామని తెలిపారు. సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 అదనంగా బోనస్ అందిస్తామన్నారు. కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆయన నిర్వాహకులను కోరారు.

## రైతు పండించిన ప్రతి వడ్ల గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది: ఎమ్మెల్యే సత్యం

**రామడుగు, అక్టోబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం రామడుగు మండలం లో సహకార సంఘం ఆధ్వర్యంలో కొక్కరకుంట రంగసాయి పల్లె మరియు ikp ఆధ్వర్యంలో మోతే,దత్తోజీపేట,శ్రీరాముల పల్లి షా నగర్, గ్రామాలలో ఐకేపీ వడ్ల కొనుగోలు కేంద్రలను ప్రారంభించిగత ప్రభుత్వం లోలాగా రైతుల దగ్గర నుండి ధాన్యం బస్తాలు కట్టింగ్ చేయకుండా రైతుల ధాన్యం బస్తాల నుండి ఎలాంటి కటింగ్ లేకుండా రైతులకు ఒక్క పైసా కూడా నష్టం జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించినచొప్పదండి శాసనసభ్యులు డా మేడిపల్లి సత్యం వెదిర గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేల సత్పతి కలిసి ప్రారంభించిన చొప్పదండి నియోజకవర్గం శాసన సభ్యులు మేడిపల్లి సత్యం ఈ కార్యక్రమంలో గోపాలరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేని తిరుమల తిరుపతి pacs చైర్మన్ మురళీకృష్ణ రెడ్డి, వైస్ చైర్మన్లు, డైరెక్టర్స్ మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు రైతులు ప్రజలు అధికారులు పాల్గొన్నారు.



## కొనుగోళ్ల ప్రక్రియ సాఫీగా సాగేలా చూడాలి....

- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి





**గన్నేరువరం,అక్టోబర్23(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వపరంగా ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్ల ప్రక్రియ సాఫీగా సాగేలా చూడాల్సిన బాధ్యత కేంద్రాల నిర్వాహకులపై ఉందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లి, గునుకుల కొండాపూర్, చీమలకుంటపల్లి, జంగపల్లి, హన్మాజీపల్లె, గోపాల్ పూర్, మాదాపూర్, గన్నేరువరం గ్రామాల్లో ఐకేపీ, డీసీఎంఎస్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని, కొనుగోలు కేంద్రాల పనితీరును సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ సీజన్ లో వరిధాన్యం దిగుబడులకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. రైతులు పండించిన ప్రతి గింజను కొంటామని, ఈ విషయంలో రైతులు ఆందోళన చెందవద్దన్నారు. వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వపరంగా ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలకు తీసుకు వెళ్లాలని, తద్వారా ప్రభుత్వం కల్పించిన మద్దతు ధరను పొందాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమాల్లో గన్నేరువరం మండల వ్యవసాయ అధికారి జె.కిరణ్మయి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి,కేడీసీసీ డైరెక్టర్ అలువాల కోటి, పార్టీ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి,కొమ్మెర రవీందర్ రెడ్డి, లింగాల మల్లారెడ్డి, చిట్టి ఆనంద్ రెడ్డి, మాతంగి అనిల్,రజాక్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ మైనారిటీ గురుకుల బాలుర కళాశాల -3 (మొగ్దుంపూర్) ప్రిన్సిపాల్ విధులపై విచారణ గురించి జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన మహ్మద్ తాజుద్దీన్...





**కరీంనగర్ జిల్లా అక్టోబర్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా మొగ్దుంపూర్ లోగల మైనారిటీ గురుకుల కళాశాలలోని ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి జానదిమొద్దీన్ సోమవార(తేదీ: 20.10.2025) రాత్రి సుమారు 07.30 గంటలకు రోడ్డు దాటుతుండగా లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. కానీ ఈ సంఘటనపై అనేక అనుమానాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ కు, DMWOకు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ చైర్మన్ మహ్మద్ తాజుద్దీన్ వినతి పత్రం అందజేశారు. మొహమ్మద్ తాజుద్దీన్ మాట్లాడుతూ... రెసిడెన్షియల్ కళాశాలలో చదివే విద్యార్థి ఆ సమయంలో బయటకి ఎలా వెళ్ళాడు? ఒకవేళ గోడ దూకి వెళ్ళితే అట్టి గోడ పొడవు తక్కువగా ఉందని కళాశాల ప్రిన్సిపాల్ కు మరియు సిబ్బందికి తెలియదా? గోడ పొడవు తక్కువ ఉందని దానికి తీసుకోవాల్సిన రక్షణ చర్యలు ప్రిసిపల్ ఎందుకు తీసుకోలేదు? కనీసం ఇట్టి విషయం ఉన్నతాధికారులకు ఎప్పుడైనా తీసుకొనివెళ్ళారా అసలు ఆ విద్యార్థి గోడదూకి వెళ్లాడా? ఎలా వెళ్ళాడు అనే విషయాన్నీ అసలు ధ్రువీకరించారా? దీనికి సంబందించిన సి.సి ఫుటేజీలను ఉన్నతాధికారులకు, పోలీస్ సిబ్బంధికి ఇచ్చారా? ఒక విద్యార్థి డిన్నర్ సమయంలో బయటకి వెళ్ళితే అక్కడ ఉన్న డ్యూటీ టీచర్, సెక్యూరిటీ, పి.డి మరియు కళాశాల సిబ్బంది ఏమి చేస్తున్నారు? ఆ రోజు రెసిడెన్షియల్ కళాశాలలో విద్యార్థులకు రోల్కాల్తీసుకున్నారా? అసలు తప్పు ఎవరిదీ? పై వన్నీ విషయాలు వెలుగులోకి రాకుండా ఉన్నతాధికారులకు సంబంధిత ప్రిన్సిపాల్ తప్పు దోవపట్టిస్తున్నారు. ఇట్టి కళాశాలలో పని చేసే ప్రిన్సిపాల్ సి.చంద్రమోహన్ కళాశాలకు రాకుండా నిత్యం బయటనే తిరుగుతూ తన వ్యక్తిగత పనులు చేసుకుంటాడని ఇతనిపై ఆరోపణలు ఉన్నాయి. ప్రతిరోజు ఉదయం గురుకుల పాఠశాలలో జరిగే అసెంబ్లీకి కూడా హాజరుకాడు అని తెలిసింది. ప్రతి రోజు ఉదయం 10.00 గంటలకు వచ్చి మధ్యాహ్నం 02.00గంటలకు వెళ్ళిపోతాడని తెలిసింది. అసలు గురుకులంలో ఏం జరుగుతున్నది? ఎంతమంది విద్యార్థులు ఉన్నారు అని ఏనాడూ విద్యార్థుల సంక్షేమాన్ని పట్టించుకోడు.కావున ఇట్టి ప్రిన్సిపాల్ పై లోతైన విచారణ జరిపి ఇతనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము, అలాగే మృతి చెందిన విదార్థి కుటుంబానికి తక్షణమే 10 లక్షల రూపాయల నష్టపరిహారం, కుటుంబంలో ఒకరికి కాంట్రాక్టు ఉద్యోగం మరియు డబుల్ బెడ్రూమ్ ఇవ్వాలని కోరారు.

# ఖరీఫ్ నాటికి సీతారామ పాలేరు కెనాల్ పనులు పూర్తి చేయాలి

- పెండింగ్ భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి
- సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు 16వ ప్యాకేజీ పాలేరు లింకు కెనాల్ టన్నెల్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్




**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్) :** 2026 ఖరీఫ్ సీజన్ నాటికి సారునీరు అందించే విధంగా ప్రణాళికతో సీతారామ పాలేరు కెనాల్ టన్నెల్ పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలోని బీరోలు, దమ్మాయిగూడెంలలో జరుగుతున్న సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు 16వ ప్యాకేజీ లోని పాలేరు లింకు కెనాల్ టన్నెల్ పనులను గురువారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. 2026 ఖరీఫ్ నాటికి గోదావరి, మున్నేరు జలాలను మన ప్రాంత రైతులు వినియోగించుకునే విధంగా చేపట్టిన ప్రాజెక్ట్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. నిర్మాణంలో ఎదురవుతున్న ఇబ్బందులను ఎప్పటి కప్పుడు పరిష్కరిస్తూ పనులు వేగవంతంగా అయ్యేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. 8.2 కిలోమీటర్ల సొరంగం తవ్వకం పనులకు గాను ప్రతిరోజు 24 మీటర్ల మేర పనులు చేపట్టి ఇప్పటి వరకు నాలుగు కిలోమీటర్ల పనులు పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన టన్నెల్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టులో భాగంగా పోచారం వద్ద పెండింగ్ ఉన్న భూ సేకరణ పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఇరిగేషన్ ఎస్ఇ మంగలపుడి. వెంకటేశ్వర్లు, డిఇ రమేష్ రెడ్డి, తిరుమలాయపాలెం మండల తహసీల్దారు విల్సన్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి...




**కరీంనగర్ టౌన్ అక్టోబర్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లాలోని పాత 5వ డివిజన్, కొత్త 33వ డివిజన్ హుస్సేనిపురలో లబ్ధిదారులకు మంజూరైన ఇండ్ల భూమిపూజ కార్యక్రమంలో సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు, అర్హులైన ప్రతి ఒక్కరికి పక్కా ఇల్లు సంక్షేమ పథకాలు ఇస్తామని హామీ ఇచ్చారు. బిఆర్ఎస్ పార్టి హయాంలో హామీలు ఇవ్వడం తప్ప ఏమి చేయలేదని, కాంగ్రెస్ పార్టీ ఎల్లపుడూ ప్రజల గురించి పని చేసే పార్టి అని కాంగ్రెస్ పార్టీ హయంలోనే ఇందిరమ్మ ఇండ్లస్థలాలు మంజూరయ్యాయి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శబరిమలకు అధునాతనమైన ప్రత్యేక బస్సులు

- శబరిమలకు వెళ్లే అయ్యప్ప భక్తులకు శుభవార్త
- 7 డిపోలలో తక్కువ ధరలకు అధునాతనమైన 36 పుష్ బ్యాక్ సీట్లు గల సూపర్ లగ్జరీ బస్సుల ఏర్పాటు
- గురుస్వామి, ఇద్దరు మణికంఠ స్వాములు, ఇద్దరు వంట స్వాములకు ఉచిత ప్రయాణం
- టీజిఎస్ఆర్టిసి ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరామ్



**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్) :** శబరిమల వెళ్లుటకు టీజిఎస్ఆర్టిసి ఖమ్మం రీజియన్ 7 డిపోల నుండి అయ్యప్ప భక్తులకు ఆధునాతనమైన ప్రత్యేక బస్సుల ఏర్పాటు శుభవార్తను టీజిఎస్ఆర్టిసి ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరామ్ గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఖమ్మం జిల్లాలోని అయ్యప్ప భక్తులకు టీజేఎస్ఆర్టిసి ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరామ్ శబరిమల అయ్యప్ప దర్శనం వెళ్ళుట కొరకు ఖమ్మం రీజియన్ పరిధిలోని ఏడు డిపో మేనేజర్లకు అధునాతనమైన 36 పుష్ బ్యాక్ సీట్లు గల సూపర్ లగ్జరీ బస్సులను తక్కువ ధరలకు అయ్యప్ప భక్తులు అడిగిన వెంటనే ఇవ్వాలని ఆదేశాలు జారీచేశారు. అలానే అయ్యప్ప భక్తులకు ఐదు రోజుల ప్రయాణం గాని లేదా ఏడు రోజుల ప్రయాణానికి గాని అనువైన బస్సులు సిద్ధంగా ఉంచాలని పేర్కొన్నారు. ఇట్టి ప్రయాణంలో ఒక గురుస్వామి, ఇద్దరు మణికంఠ స్వాములు, ఇద్దరు వంట స్వాములకు కూడా ఉచిత ప్రయాణం ఇవ్వాలని అధికారులకు సూచించారు. అయ్యప్ప గురు స్వాములు, అయ్యప్ప భక్తులు ఇలాంటి సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఓ ప్రకటనలో తెలియజేశారు. మరిన్ని వివరాలకు అన్ని డిపోల మేనేజర్లను సంప్రదించాలని తెలిపారు. **డిపో మేనేజర్ల ఫోన్ నెంబర్లు :** ఖమ్మం డిపో మేనేజర్ 9959225958, సత్తుపల్లి డిపో మేనేజర్ 9959225962, కొత్తగూడెం డిపో మేనేజర్ 9959225959, భద్రాచలం డిపో మేనేజర్ 9959225960, మధిర డిపో మేనేజర్ 9959225961, మణుగూరు డిపో మేనేజర్ 9959225963.

# అమరవీరుల సంస్మరణ దినోత్సవం




**హన్మకొండ,అక్టోబర్ 23(పి.సి.డబ్ల్యూ న్యూస్):**హన్మకొండ జిల్లా హసన్ పర్తి 66వ డివిజన్ కేంద్రం లోని సుజాత విద్యాని కేతన్ ఉన్నత పాఠశాల యందు జాతీయ పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించడం జరిగినది. పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతరాం కర్ణ మాట్లాడుతూ 1959 అక్టోబర్ 21న లడ్డాక్ లోని సిఆర్పిఎఫ్ జవాన్లపై చైనా ఆర్మీ జరిపిన దాడిలో 17 మంది జవాన్లు వీర మరణం పొందినారు. అప్పటినుండి ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న వారి స్మృతికి నివాళులర్పిస్తూ జాతీయ పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని దేశ వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతున్నదని తెలిపినారు. దేశ భద్రతలో సరిహద్దు జవాన్ల యొక్క విధి నిర్వహణ అత్యంత కష్టసాధ్యమైనది. ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ చలికి వణుకుతూ మంచు కొండలలో దేశ సరి హద్దులను కాపలా కాస్తు మనం సురక్షితంగా ఎటువంటి భయాందోళన లు లేకుండా జీవించడానికి తోడ్పడుతున్నారు కాబట్టి మనం కూడా దేశభక్తిని పెంపొందించుకొని వారి త్యాగాలను సదా గుర్తుం చు కోవాలని విద్యార్థులకు బోధించినారు. దేశం లోపల ఉగ్రవాద నిర్మూలనకు శాంతి భద్రతల పరి రక్షణలో ప్రాణ త్యాగం చేసిన పోలీసు అమర వీరులకు శ్రద్ధాంజలి ఘటించే రోజు ఈ రోజు. విద్యార్థులుగా మీరు కూడా ఇప్పటి నుండే దేశ భక్తిని పెంపొందించుకొని భవిష్యత్తులో దేశానికి సేవ చేసే వీర జవాన్లుగా ఎదగాలని మన పాఠశాల నుండి అనేకమంది సీఐ ఎస్ఐ కానిస్టేబుల్ గా ఉద్యోగాలు నిర్వహిస్తున్నారని తెలిపినారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు అమర జవాన్లకు నివాళులర్పిస్తూ సెల్యూట్ చేసి రెండు నిమిషములు మౌనం పాటించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు జూపాక నాగరాజు ఏ వెంకట్ వై అరుణ సంధ్య, సంధ్య సుచిత్ర, ప్రవళిక, సబిహా, సుధారాణి, భవాని, తదితరులు పాల్గొన్నారు

# రక్త దానంతో మరో ముగ్గురి ప్రాణాలు కాపాడవచ్చు: సీపీ వరంగల్




**హన్మకొండ,అక్టోబర్ 23(పి.సి.డబ్ల్యూ న్యూస్):**రక్త దానం చేయడం ద్వారా మరో ముగ్గురు వ్యక్తుల ప్రాణాలను కాపాడ గలమని వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినాన్ని పురస్కరించుకొని కాజీపేట డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో మడికొండ లోని కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వరంగల్ పోలీస్ సీపీ ప్రారంభించారు. ఈ శిబిరంలో పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు స్థానిక యువత, వ్యాపారస్తులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. వీరికి సీపీ చేతుల మీదుగా సర్టిఫికెట్లు, పండ్లను అందజేశారు. అనంతరం సీపీ మాట్లాడుతూ పోలీస్ అమర వీరులను స్మరిస్తూ రక్త దానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన ప్రజలకు అభినందనలు, శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణ త్యాగాలు చేసిన పోలీస్ అమర వీరులను స్మరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సిపి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో డిసిపి అంకిత్ కుమార్, కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి, మడికొండ ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్, రాష్ట్ర రెడ్ క్రాస్ పాలక సభ్యుడు ఇవి శ్రీనివాస్ తో పాటు డాక్టర్లు ఇతర పోలీస్ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

# వెలిచాలలో హైమాస్ట్ లైట్లు స్విచ్ ఆన్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

- సుడా నిధులు 20 లక్షలతో జగిత్యాల రోడ్డు నుండి వెలిచాల గ్రామం వరకు హైమాస్ట్ లైట్ల వెలుగులు

**కరీంనగర్ రూరల్,అక్టోబర్(పీసీడబ్ల్యూ న్యూస్):** సుడా నిధులు 20 లక్షలతో జగిత్యాల మెయిన్ రోడ్డు వైపు నుండి వెలిచాల గ్రామం వరకు హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేసి వాటిని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిలు కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ పలు అభివృద్ధి పనులకు సుడా నిధులు చైర్మన్ నరేందర్ రెడ్డి వైస్ ఛైర్మన్ ప్రఫుల్ దేశాయ్ లతో చర్చించి మంజూరు చేపిస్తున్నామని రాబోయే రోజుల్లో చొప్పదండి నియోజకవర్గానికి సుడా పరిధిలో మరిన్ని అభివృద్ధి పనులకు సుడా నిధులు కేటాయించాలని సూచించారు.సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అవసరమైన చోట అదేవిధంగా మంత్రుల మరియు ఎమ్మెల్యేల సూచనల మేరకు తప్పకుండా అభివృద్ధి నిధులు కేటాయిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వీర్ల వెంకటేశ్వర్ రావు,జవాజీ హరీష్,వీర్ల నర్సింగ రావు, కాదే శంకర్ డిఈ రాజేందర్ ప్రసాద్,ఏఈ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# రియల్ ఎస్టేట్ పేరుతో ఘరానా మోసం

- ఇన్స్పెక్టర్ మచ్చ శివ కుమార్



**హన్మకొండ,అక్టోబర్ 23(పి.సి.డబ్ల్యూ న్యూస్):**నిందితుడు రామిడి సంపత్ రెడ్డి తండ్రి సమ్మిరెడ్డి వయసు 36 నివాసం నస్పూర్ మంచిర్యాల జిల్లా 2021 సంవత్సరంలో తాను రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నానని, తను తక్కువ ధరకు భూములు ఇప్పిస్తానని బాధితులకు మాయ మాటలు చెప్పి వారి వద్ద నుండి సుమారు కోటి రూపాయలు వసూలు చేసి ఎటువంటి భూములు చూపెట్టకుండా, వాయిదా వేస్తూ మోసం చేయడంతో బాధితులు ఈ సంవత్సరం జనవరి నెలలో హనుమకొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది. గత సంవత్సర కాలం నుండి నిందితుడు పరారీలో ఉండగా గురువారం హనుమకొండ బస్టాండ్ వద్ద నిందితుడిని పట్టుకొని అతని విచారించగా అతను తాను బాధితుల నుండి తీసుకున్న కోటి రూపాయలను ఆన్లైన్ గేమ్ లకి అలవాటు పడి అందులో డబ్బులు పెట్టి పోగొట్టుకున్నాడని చెప్పడం తో నిందితుడిని రిమాండ్ కి తరలించడం జరిగిందనీ ఇన్స్పెక్టర్ శివ కుమార్ తెలిపారు.

# పరకాలలో ఘనంగా ప్రభాస్ 46వ పుట్టినరోజు వేడుకలు



**పరకాల, అక్టోబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** టాలీవుడ్ స్టార్ హీరో ప్రభాస్ 46వ పుట్టినరోజు పరకాల పట్టణంలోని అభిమానుల సంఘం ఘనంగా జరుపుకున్నారు. ఎనిమిది సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం ప్రభాస్ అభిమానులు ఈ పుట్టినరోజు వేడుకను అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహిస్తూ, అభిమానంలో ఐక్యత, ప్రేమ, మరియు భక్తిని ప్రతిబింబిస్తు న్నారు. అభిమానులు సానుకూల ఉత్సాహంతో కేక్ కట్ చేసి ప్రభాస్కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం ప్రభాస్ ఫ్యాన్స్ ప్రేమ, ఆశ, మరియు సంకల్పంను మరోసారి స్పష్టంగా చూపింది.ఈ ఈ వేడుకల్లో దుబాసి వెంకట స్వామి, బండి మహేష్ – జిల్లా ఇంచార్జ్,ఏక్ కిరణ్ – మండల అధ్యక్షుడు,చిలువేరు వరుణ్ – మండల కార్యదర్శి,ఒంటేరు మహేందర్ – టౌన్ ప్రెసిడెంట్,బొచ్చు శ్రీధర్,ఏకు క్రాంతి కుమార్ – మండల ప్రధాన కార్యదర్శి ఇంకా ప్రభాస్ ఫ్యాన్స్ పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల వారోత్సవాలు



**గణపురం,అక్టోబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** గణపురం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా గురువారం జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు ఓపెన్ హౌస్ నిర్వహించినట్లు ఎస్ఐ రేఖ అశోక్ తెలిపారు. ఇందులో ప్రధానంగా పిటిషన్ మేనేజ్మెంట్, ఎఫ్ ఆర్ రిజిస్ట్రేషన్, డైల్ 100, డ్రగ్స్ నిర్మూలన, సైబర్ క్రైమ్ విద్యార్థులకు అవగాహన కల్పించామన్నారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్ లో ఉన్న సెట్ ఏ విధంగా పనిచేస్తుందో అనేది వారికి ప్రాక్టికల్ గా చూపించారు.



# 15 రోజులలో రెవెన్యూ సదస్సుల దరఖాస్తులను పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- తిరస్కరించే ప్రతి దరఖాస్తుకు కారణాలతో రిపోర్ట్ ఉండాలి
- నిబంధనల ప్రకారం సాదా బైనమా దరఖాస్తులను పరిశీలించాలి
- విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు
- సానుకూల చర్చల ద్వారా అభివృద్ధి పనులకు భూసేకరణ పూర్తి చేయాలి
- రెవెన్యూ శాఖపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్






**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 23 (పిసిడబ్ల్యు న్యూస్) :** పెండింగ్ ఉన్న రెవెన్యూ సదస్సు దరఖాస్తులను 15 రోజులలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి రెవెన్యూ అధికారులతో సమీక్షించారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం, సాదా బైనామా, భూ భారతి, సెక్షన్ 22 ఏ1, భూ సేకరణ, ప్రభుత్వ భూముల సంరక్షణ, మీసేవ సర్టిఫికెట్లు, కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తుల వంటి వివిధ అంశాలపై కలెక్టర్ చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ... రెవెన్యూ శాఖ పని తీరు ఆధారంగా ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని, రోజు వారి వ్యవహారాలలో పౌరులతో నేరుగా మనకు సంబంధాలు ఉంటాయని అన్నారు. జిల్లాలో రెవెన్యూ శాఖ పనితీరు సంతృప్తికరంగా లేదని, సిబ్బంది పనితీరు చాలా వరకు ఇంప్రూవ్ కావాల్సి ఉన్నదని, రాబోయే 15 రోజులలో స్పష్టమైన మార్పు కనిపించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రెవెన్యూ సదస్సుల ద్వారా ఖమ్మం డివిజన్ పరిధిలో సాదా బైనామా మినహాయించి వచ్చిన దరఖాస్తులు 4 నెలలు గడిచిన తర్వాత కూడా ఖమ్మం డివిజన్, కల్లూరు డివిజన్ పరిధిలో ఇంకనూ పెండింగ్ ఉండటానికి గల కారణాలను కలెక్టర్ మండలాల వారీగా ఆరా తీశారు. జిల్లాలో ఆమోదించిన దరఖాస్తులలో కొన్ని దరఖాస్తులు మాత్రమే భూ భారతిలో అప్ డేట్ కావడం పట్ల కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రెవెన్యూ సదస్సుల తర్వాత రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది విధుల పట్ల తీవ్ర అలసత్వంగా వ్యవహరిస్తున్నారని, పని చేయడం ఇష్టం లేని పక్షంలో సెలవుపై వెళ్లాలని, అనవసరంగా ప్రజలను ఎదురు చూసేలా చేయవద్దని కలెక్టర్ తెలిపారు. అటవీ - రెవెన్యూ శాఖ వివాదాస్పద భూములకు సంబంధించిన దరఖాస్తులను ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చి సర్వే చేయించి సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అన్నారు. ప్రతి మండలంలో తిరస్కరించిన దరఖాస్తులు, దానికి గల కారణాలను తెలియజేస్తూ రిపోర్ట్ అందించాలని కలెక్టర్ తహసిల్దార్ లను ఆదేశించారు. ర్యాండెంగా తిరస్కరించిన దరఖాస్తులను క్రాస్ చెక్ చేయడం జరుగుతుందని, అనవసరంగా రెవెన్యూ సదస్సు దరఖాస్తులు తిరస్కరించినట్లు గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. నూతన అసైన్మెంట్ కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హత ఉన్న వారిని ఎంపిక చేసి అసైన్మెంట్ కమిటీకి పంపాలని అన్నారు. పెండింగ్ ఉన్న రెవెన్యూ సదస్సు దరఖాస్తులను 15 రోజులలో పరిష్కరించడంతో పాటు ఆమోదించిన దరఖాస్తుల వివరాలను పూర్తి స్థాయిలో భూ భారతి పోర్టల్ లో 100 శాతం అప్ డేట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సాదాబైనామా దరఖాస్తులకు 100 శాతం నోటీస్ జనరేట్ చేయాలని, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం సాదా బైనమా దరఖాస్తులను ఎటువంటి తప్పిదాలు లేకుండా క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. సాదా బైనమా దరఖాస్తులలో ఏదైనా అక్రమాలకు పాల్పడినట్లు తెలిస్తే కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు. మండలంలో తహసిల్దార్ కార్యాలయం పరిధిలో ఏ సిబ్బంది కూడా తప్పు చేయకుండా చూసుకోవాల్సిన బాధ్యత తహసిల్దార్ పై ఉంటుందని కలెక్టర్ తెలిపారు. తహసిల్దార్, ఆర్డీవో స్థాయిలో పెండింగ్ ఉన్న భూ భారతి దరఖాస్తులను 15 రోజులలో పూర్తి చేయాలని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం, జవహార్ ఎత్తిపోతల పథకం, ఎస్సారెస్పీ స్టేజి 2 వంటి నీటిపారుదల ప్రాజెక్టు పనుల భూ సేకరణ పై కలెక్టర్ చర్చించారు. పెండింగ్ ఎంజాయ్ మెంట్ సర్వే వేగంగా పూర్తి చేయాలని, మెరుగైన పరిహారం అందుతుందని రైతులను ఒప్పించి సర్వే పూర్తయ్యేలా చూడాలని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం ప్యాకేజీ 13 పనులు పూర్తి కావడం చాలా కీలకమని, దీనికి సంబంధించి పెండింగ్ భూసేకరణ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని, రైతులతో సానుకూలంగా చర్చించి వారికి మెరుగైన పరిహారం అందించి భూ సేకరణ జరిగేలా చూడాలని అన్నారు. ఇరిగేషన్ పనులకు సంబంధించి అవసరమైన భూ సర్వే పనులు సకాలంలో పూర్తయ్యేలా చూడాలని అన్నారు. భూ సర్వే పనులు పెండింగ్ ఉండటం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. తహసిల్దార్ సంబంధిత మండల సర్వేయర్ తో సమన్వయం చేసుకోవాలని అన్నారు. 15 రోజులలో పెండింగ్ సర్వే పనులు పూర్తి కావాలని అన్నారు. మీ సేవా సర్టిఫికెట్ లను పెండింగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు సకాలంలో జారీ చేయాలని, ప్రజలు తమ జనన, ఆదాయ, కుల ధృవీకరణ, నివాస, డెత్ ఇతర మీసేవా సర్టిఫికెట్ కోసం తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రావద్దని, ప్రతిరోజు మీ సేవా దరఖాస్తులను పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ శాఖల వద్ద అందుబాటులో ఉన్న బడ్జెట్ ఆధారంగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తులను డిస్పోజ్ చేయాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటీ ఖమ్మం డివిజన్ పరిధిలో బడ్జెట్ ఉన్నప్పటికీ దరఖాస్తులు పెండింగ్ లో ఉండడానికి గల కారణాలను కలెక్టర్ ఆరా తీశారు. కల్లూరు డివిజన్ పరిధిలో బడ్జెట్ తక్కువగా వస్తుందని, దీనిపై ప్రభుత్వానికి నివేదిక అందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. తహసిల్దార్ కార్యాలయం పరిధిలో పెండింగ్ ఉన్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను స్థానిక ఎమ్మెల్యేల సమయం తీసుకుని త్వరగా పంపిణీ చేయాలని అన్నారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. తహసిల్దార్ తమ మండల పరిధిలో ఉన్న రిజిస్ట్రేషన్ ప్రోహిబిటెడ్ భూముల జాబితా వివరాలను సెక్షన్ 22 ఏ1 క్రింద నమోదు చేయాలని అన్నారు. రెవెన్యూ సరస్సులలో వచ్చిన దరఖాస్తులలో ఆమోదించిన దరఖాస్తులను ఆన్ లైన్ భూ భారతి పోర్టల్ లో ఇప్పటివరకు కొన్ని మాత్రమే దరఖాస్తులు మాత్రమే అప్ డేట్ చేశారని, మిగిలిన ఆమోదించిన దరఖాస్తులను వెంటనే ఆన్ లైన్ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, సర్వే ల్యాండ్ రికార్డ్ ఏడి శ్రీనివాసులు, ఖమ్మం రెవెన్యూ డివిజన్ అధికారి నరసింహా రావు, తహసిల్దార్ లు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చిత్తశుద్ధితోనే గాజాలో శాంతి

- పరస్పర విశ్వాసం కూడా ముఖ్యం

**గాజా,అక్టోబర్23:** కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చి పది రోజులు గడిచినా తమ జీవితాల్లో చెప్పుకోదగ్గ మార్పులేమీ కనిపించడం లేదని అటు పాలస్తీనియన్లు, ఇటు ఇజ్రాయిల్స్ వాపోతున్నారు. ఇజ్రాయిల్ బలగాలు చెదురుమదురుగా కాల్పులు జరుపుతునే వున్నాయని, ఆహార ట్రక్కులు రాకుండా అడ్డుకుంటునే వున్నాయని, దాంతో తమకు పాట్లు తప్పడం లేదని వారు పేర్కొం టున్నారు. గాజాలోకి ప్రవేశించేందుకు ఆరు వేలకు పైగా ట్రక్కులు వేచి వున్నాయని యుఎన్ఆర్డబ్ల్యుఎ తెలిపింది. ఇదిలావుండగా, దాడుల సమయంలో శిథిలాల గుట్టల కింద చిక్కుకునిపోయి మరణించిన తమ వారి మృతదేహాలను వెలికి తీయడం రోజురోజుకు సవాలుగా మారుతోంది. ఇంకా వేలాది మృతదేహాలు అక్కడే వున్నాయని గాజా పౌర రక్షణ దళ సభ్యులు తెలిపారు. పరిమితమైన పరికరాలు వుండడంతో పని సాగడం లేదని చెప్పారు. హమాస్ తన వద్ద గల మరో ఇద్దరు బందీల మృతదేహాలను ఇజ్రాయిల్‌కు గత రాత్రి అప్పగించింది. వీరిలో ఒకరు సైనికుడు కాగా, మరొకరు సామాన్య పౌరుడు. మరోవైపు ఇజ్రాయిల్ కూడా మరో 30మంది పాలస్తీనియన్ల మృతదేహాలను



అప్పగించింది. వారి శరీరాలపై వేధించిన, కొట్టిన గుర్తులు కనిపిస్తున్నాయని గాజా ఆరోగ్యశాఖ వర్గాలు తెలిపాయి. కళ్లకు గంతలు కట్టేసి, చేతులకు సంకెళ్లు వేసి కూడా వున్నాయని పేర్కొన్నారు. గాజాలో టుఫా ప్రాంతంలో ఇజ్రాయిల్ బలగాలు జరిపిన కాల్పుల్లో ఒకరు మరణించారు. ఇదిలావుంటే కాల్పుల విరమణ ఒప్పందాన్ని సజావుగా అమలు చేయడం అంత సులభం కాదని అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ వ్యాఖ్యానించారు. ఈ ఒప్పందాన్ని ఇజ్రాయిల్ నిలబెట్టుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. హమాస్ ఆయుధాలన్నింటినీ అప్పగించాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. ఇకపోతే ఇజ్రాయెల్‌పై హమాస్ చేసిన దాడి, నాజీ పాలన తర్వాత జరిగిన అతి పెద్ద మానవ ఊచకోతగా చూడాలి. ఈ దాడి ప్రధానంగా జరిగింది మిలిటరీ మీద కాదు. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం చనిపోయిన వారిలో సుమారు 850మంది పౌరులు ఉండగా 350మంది మిలిటరీ పోలీసులు ఉన్నారు. ఈ దాడిలో సేఫ్ హౌస్‌లో దాక్కోడానికి ప్రయత్నించిన సాధారణ పౌరులను, వారు పిల్లలా, వృద్ధులా అన్నదానితో సంబంధం లేకుండా మంటల్లో తగలబెట్టారని ఐక్యరాజ్యసమితి నిర్ధారించింది. లూటీలు జరిగాయని, తలలు నరికివేయడం కూడా జరిగిందని ఆ నివేదిక తేల్చిచెప్పింది. అంతేగాక సెక్సువల్ వయెలెన్స్ మీద ఐరాస సెక్రెటరీ జనరల్ జరిపిన ప్రత్యేక పరిశోధనలో కిబ్బుట్జ్ ప్రాంతంలో రేప్‌లు, గ్యాంగ్ రేప్‌లు జరిగాయని తేలింది. ఎన్నోచోట్ల స్త్రీల అర్ధనగ్న, నగ్న దేహాలు పడివున్నాయని, మర్మాంగాల ఛేదనం జరిగిందని ఆ ఐరాస బృందం కనుగొన్నది. ఈ బృందం సుమారు 5000 ఫొటోలు, 50 గంటల నిడివి ఉన్న ట్రాఫిక్ కెమెరాలతో సహా అన్ని రకాల ఆడియో, వీడియో ఫైళ్లనూ పరిశీలించి, ప్రత్యక్ష సాక్షులను విచారించి ఈ నివేదికను రూపొందించింది. మొత్తంగా ఇప్పుడు ట్రంప్ ఆదేశాలతో శాంతి ఒప్పందం కుదిరినా హమాస్ దీనికి ఎంతవరకు కట్టుబడి ఉంటుందన్నది అనుమానమే.



# రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి చరమగీతం పడేనా..

- రష్యాపై ఒత్తిడి పెంచే యత్నంలో ట్రంప్
- చమురు సంస్థలపై నిషేధంతో చర్యలు

**వాషింగ్టన్,అక్టోబర్23:** రష్యా అధ్యక్షుడు పుతిన్ , ట్రంప్‌ల భేటీ వాయిదా పడిన నేపథ్యంలో అనేక వార్తలు ప్రచారంలోకి వస్తున్నాయి. అలాగే రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగించే విషయంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా తాజాగా రష్యాకు చెందిన రెండు అతిపెద్ద చమురు సంస్థలపై ఆయన ఆంక్షలు విధించారు. రష్యాపై ఒత్తిడి పెంచడమే లక్ష్యంగా పావులు కదుపుతున్నారు. యూఎస్ ట్రెజరీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫారిన్ అసెట్స్ కంట్రోల్ ఆఫీస్ ఓ ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది. ఉక్రెయిన్‌తో యుద్ధం ముగించడమే కాకుండా శాంతి పక్రియపై రష్యాకు నిబద్ధత లేకపోవడం వల్లే ఈ ఆంక్షలు విధించినట్లు తెలిపింది. తమ నిర్ణయం ఆ దేశ చమురు రంగంపై ఒత్తిడి పెంచుతుందని, దీనివల్ల రష్యా ఆర్థికవ్యవస్థపై కూడా ప్రభావం పడుతుందని వ్యాఖ్యానించింది. శాశ్వత శాంతి పూర్తిగా రష్యా చర్చలు జరపడానికి రావడంపై ఆధారపడి ఉందని వెల్లడించింది. ట్రంప్ మాట్లాడుతూ.. ఇవి అపారమైన ఆంక్షలన్నారు. అయితే, ఇవి ఎక్కువకాలం ఉండవని, ఈలోపు యుద్ధ సమస్య పరిష్కారమవుతుందని వ్యాఖ్యానించారు. ఈ చర్యకు ఇదే సరైన సమయం అని తాను భావిస్తున్నట్లు కూడా తెలిపారు. ఈ ఆంక్షలతో యుద్ధం కారణంగా జరుగుతున్న హత్యలను ఆపడంతో పాటు తక్షణ కాల్పుల విరమణకు సమయం ఆసన్నమైందని ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్ పేర్కొన్నారు. అమెరికా మిత్ర దేశాలు తమతో కలవాలని, ఆంక్షలకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. ట్రెజరీ ప్రకారం.. ఈ చర్య రష్యా తన సైనిక కార్యకలాపాలకు నిధులు సమకూర్చే సామర్థ్యం తగ్గుతుంది. దీంతో పాటు దాని చమురు ఆధారిత ఆర్థిక వ్యవస్థ బలహీన పడుతుంది. ఇక, ఈయూ కూడా రష్యాపై ఒత్తిడి తెచ్చేందుకు గాను 19 ఆంక్షల ప్యాకేజీకి ఆమోదం తెలిపింది. రష్యా ఎల్ఎన్‌జీపై నిషేధం విధించడం కూడా ఇందులో ఉంది. ఇదిలాఉండగా.. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేసే విషయంపై ట్రంప్ మరోసారి మాట్లాడారు. ఈ ఏడాది చివరి నాటికి భారత్ రష్యా నుంచి చమురు దిగుమతులను భారీగా తగ్గిస్తుందన్నారు. తగ్గింపు క్రమంగా ఉంటుందని, ఇది మంచి చర్య అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ మేరకు భారత్ నుంచి తనకు హామీ వచ్చిందని కూడా తెలిపారు. ఈ విషయంపై ట్రంప్ గత కొన్ని రోజులుగా సొంత ప్రకటనలు చేస్తూ వస్తుండగా.. భారత్ వాటిని ఖండిస్తుంది.

# కార్తీక మాసం ప్రారంభం

- విశేషంగా శివకేశవ పూజలు
- వ్రతాలు నోములకు ప్రత్యేకం

**తిరుమల,అక్టోబర్23:** హిందువులు ఎంతో పవిత్రంగా భావించే కార్తీకమాసం అక్టోబర్ 22 బుధవారం నుంచి ప్రారంభమైంది. ఈ మాసంలో వ్రతాలు, నోములకు ప్రత్యేక ప్రాధన్యం ఉంది. కార్తీక మాసం తదుపరి వచ్చే అమావాస్య వరకు అంటే నవంబర్ 20 వరకు కొనసాగుతుంది. శివకేశవులకు అత్యంత ప్రీతి పాత్రంగా ఈ మాసాన్ని చెబుతారు. ఎంతో పవిత్రమైన కార్తీకమాసంలో పండుగులకు కూడా విశేష స్థానం ఉంది. కార్తీకమాసంలో సూర్యోదయానికి ముందే నదీస్నానం చేసి శివకేశవ పూజలు చేస్తారు. ఈ మాసంలో శివుడికి దీపారాధన చేసి పూజలు చేసిన వారికి విశేషమైన పుణ్యం లభిస్తుందిని.. తద్వారా ఈతి బాధలు తొలగిపోతాయని విశ్వాసం. అందుకే చాలా మంది శివ భక్తులు సాయంత్రం వేళ గుడిలో దీపారాధన చేస్తారు. ఇలా చేయడం వల్ల జన్మజన్మల పాపాలు తొలగిపోతాయని పండితులు చెబుతున్నారు. కార్తీకమాసంలో పండుగల వివరాలు ఇలా ఉన్నాయి. అక్టోబర్25 శుక్రవారం నాగుల చవితితో పాటు ..మాసిక వినాయక చతుర్థి వ్రతం



ఆచరిస్తారు. మరుసటి రోజును లాభ పంచమిగా ఆచరిస్తారు. ఇకపోతే అక్టోబర్27 న తొలి కార్తీక సోమవార , స్కంద షష్ఠి, ఛత్ పూజ నిర్వహిస్తారు. 29న బుధ అష్టమి వ్రతం, 30న గోపాష్టమి, మాసిక్ దుర్గా అష్టమిగా భావిస్తారు. 31న అక్షయ నవమి, జగద్ధాత్రి పూజ చేపడతారు. నవంబర్ 1శనివారం ప్రబోధిని ఏకాదశి, కంస వధ, భీష్మ పంచకంగా ఆచరిస్తారు. నవంబర్ 2 ఆదివారం తులసీ వివాహం, వైష్ణవ దేవుత్థాన ఏకాదశి, యోగేశ్వర ద్వాదశిగాను 3న కార్తీక సోమ ప్రదోష వ్రతం, వైకుంఠ ,విశ్వేశ్వర వ్రతం,చతుర్దశి పూజలు నిర్వహిస్తారు. నవంబర్4న మణికర్ణిక స్నానం, నవంబర్5 కార్తీక పూర్ణిమ,దేవ్ దీపావళి, భీష్మపంచకం ముగింపు, గురునానక్ జయంతి,పుష్కర స్నానం ఆచరిస్తారు. నవంబర్ 8 : సంకష్టహర చతుర్థి, సౌభాగ్య సుందరి తీజ్ నవంబర్ 10: కార్తీక సోమవారం కానుంది. 17న కార్తీక సోమవారం ప్రదోష వ్రతం చేపడతారు. నవంబర్ 20తో కార్తీక మాసం ముగుస్తుంది.

# భారత్‌పై ఆస్ట్రేలియా విజయం



- సిరీస్ కోల్పోయిన టీమ్ఇండియా
- సిరీస్ వశం చేసుకున్న ఆసీస్
- ఆదుకున్న రోహిత్, అయ్యర్!
- మరోసారి విఫలమైన కోహ్లి

ఆస్ట్రేలియా పర్యటనలో భారత్‌కు వరుసగా రెండో ఓటమి ఎదురైంది. అడిలైడ్ వేదికగా జరిగిన రెండో వన్డేలోనూ టీమ్ఇండియా ఓటమి పాలైంది. ఈ మ్యాచ్‌లో ఆసీస్ 2 వికెట్ల తేడాతో నెగ్గింది. 265 పరుగుల లక్ష్య టార్గెట్‌ను ఆసీస్ 8 వికెట్లు కోల్పోయి ఛేదించింది. కూపర్ కొనోలీ (61 పరుగులు), మ్యాథ్యూ షార్ట్ (74 పరుగులు) హాఫ్ సెంచరీలతో రాణించారు. చివర్లో మిచెల్ ఓవెన్ (36 పరుగులు) మెరుపులు మెరిపించాడు. దీంతో ఆసీస్ 46.3 ఓవర్లలోనే టార్గెట్ అందుకుంది. భారత్ బౌలర్లలో అర్షదీప్ సింగ్, హర్షిత్ రానా, వాషింగ్టన్ సుందర్ తలో 2 వికెట్లు దక్కించుకున్నారు. అక్షర్ పటేల్, సిరాజ్ చెరో 1 వికెట్ పడగొట్టాడు. తాజా ఫలితంతో మూడు వన్డేల సిరీస్‌ను ఆస్ట్రేలియా ఇంకో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0 తేడాతో దక్కించుకుంది. గత ఆదివారం పెర్త్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో నెగ్గిన ఆసీస్, తాజాగా అడిలైడ్ లో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. దీంతో సిరీస్‌లో వరుసగా రెండో విజయం నమోదు చేసింది. ఇక చివరిదైన నామమాత్రపు వన్డే అక్టోబర్ 25 (శనివారం) జరగనుంది. ఈ మ్యాచ్‌కు సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ వేదిక కానుంది. ఆసీస్ పర్యటనకు వెళ్లిన భారత్ కనీసం ఈ మ్యాచ్‌లనైనా నెగ్గి పరువు కాపాడుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు. స్పెషలిస్ట్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను ఆడించాలని మాజీ క్రికెటర్లు చేసిన సూచనలు పట్టించుకోకుండా సేమ్ కాంబినేషన్‌తో బరిలోకి దిగిన గంభీర్ తగిన మూల్యం చెల్లించుకున్నాడు. ఆసీస్ స్పిన్నర్ ఆడమ్ జంపా 4 వికెట్లతో భారత్ పతనాన్ని శాసిస్తే.. భారత స్పిన్ ఆల్‌రౌండర్లు మూడు వికెట్లు మాత్రమే పడగొట్టారు. కుల్దీప్ యాదవ్ ఉండి ఉంటే మ్యాచ్ ఫలితం మరోలా ఉండేది. శుభ్‌మన్ గిల్ వరుసగా రెండో మ్యాచ్‌లోనూ టాస్ ఓడిపోయాడు. ఇది కూడా భారత ఓటమికి కారణమైంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లకు 264 పరుగులు చేసింది. రోహిత్ శర్మ(97 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లతో 73), శ్రేయస్ అయ్యర్(77 బంతుల్లో 7 ఫోర్లతో 61) హాఫ్ సెంచరీలతో రాణించగా.. అక్షర్ పటేల్(41 బంతుల్లో 5 ఫోర్లతో 44), హర్షిత్ రాణా(18 బంతుల్లో 3 ఫోర్లతో 24 నాటౌట్) విలువైన పరుగులు చేశారు. విరాట్ కోహ్లీ(0) మరోసారి తీవ్రంగా నిరాశపర్చాడు. ఆసీస్ బౌలర్లలో ఆడమ్ జంపా(4/60) నాలుగు వికెట్లు తీయగా.. గ్జేవియర్ బార్ట్‌లెట్(3/36) మూడు వికెట్లు పడగొట్టాడు. మిచెల్ స్టార్క్‌కు ఓ వికెట్ దక్కింది. అనంతరం ఆస్ట్రేలియా 46.2 ఓవర్లలో 8 వికెట్లకు 265 పరుగులు చేసి గెలుపొందింది. మాథ్యూ షార్ట్(78 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 74), కూపర్ కన్నోలీ(51 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 57 నాటౌట్) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్ రెండేసి వికెట్లు తీయగా.. అక్షర్ పటేల్, మహమ్మద్ సిరాజ్ చెరో వికెట్ పడగొట్టారు. ఇరు జట్ల మధ్య మూడో వన్డే సిడ్నీ వేదికగా శనివారం జరగనుంది. కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ వరుసగా రెండు పరాజయాలు ఎదుర్కోవడంతో పాటు తొలి సిరీస్‌ను కోల్పోయాడు. ఆస్ట్రేలియాతో రెండో వన్డేలో టీమిండియా 265 పరుగుల లక్ష్యాన్ని నమోదు చేసింది. రోహిత్ శర్మ(97 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లతో 73), శ్రేయస్ అయ్యర్(77 బంతుల్లో 7 ఫోర్లతో 61) హాఫ్ సెంచరీలతో రాణించడంతో నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లకు 264 పరుగులు చేసింది. అక్షర్ పటేల్(41 బంతుల్లో 5 ఫోర్లతో 44), హర్షిత్ రాణా(18 బంతుల్లో 3 ఫోర్లతో 24 నాటౌట్) విలువైన పరుగులు చేశారు. ఆసీస్ బౌలర్లలో ఆడమ్ జంపా(4/60) నాలుగు వికెట్లు తీయగా.. గ్జేవియర్ బార్ట్‌లెట్(3/36) మూడు వికెట్లు పడగొట్టాడు. మిచెల్ స్టార్క్‌కు ఓ వికెట్ దక్కింది.ఓవైపు వికెట్లు పడుతున్నా.. మరోవైపు అక్షర్ పటేల్ తనదైన బ్యాటింగ్‌తో చెలరేగాడు. హాఫ్ సెంచరీకి చేరువైన అతన్ని జంపా పెవిలియన్ చేర్చాడు. నితీష్ కుమార్ రెడ్డి(8) నిరాశపర్చగా.. అర్ష్‌దీప్ సింగ్ సాయంతో హర్షిత్ రాణా జట్టు స్కోర్‌ను 250 ధాటించాడు. క్రీజులోకి వచ్చిన శ్రేయస్ అయ్యర్‌తో కలిసి రోహిత్ శర్మ(73) జట్టును ఆదుకున్నాడు. 74 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న రోహిత్ శర్మ.. స్టార్క్ బౌలింగ్‌లో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. మూడో వికెట్‌కు 118 పరుగులు జోడించాడు.మూడు మ్యాచ్‌ల వన్డే ఇంటర్నేషనల్ సిరీస్‌లో అడిలైడ్‌లో ఆస్ట్రేలియాతో జరుగుతున్న రెండో వన్డే సిరీస్‌లో భారత్ 264 పరుగులు చేసింది. ఇన్నింగ్స్ ప్రారంభంలో భయంకరంగా కనిపించింది, ముఖ్యంగా ఈ పర్యటనకు చాలా విరామం తర్వాత రోహిత్ శర్మ మొదటి మ్యాచ్‌లో కేవలం 8 పరుగులు మాత్రమే చేశాడు. ఈ మ్యాచ్‌లో దుమ్మురేపాడు. రాణించాల్సిన విరాట్ కోహ్లీ, గిల్ ఫెయిల్ అయినా రోహిత్ శర్మ–శ్రేయస్ అయ్యర్ మంచి భాగస్వామ్యం నెలకొల్పారు. ఆస్ట్రేలియా జట్టు కెప్టెన్ మిచెల్ మార్ష్ టాస్ గెలిచిన తర్వాత భారత్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించారు. ఓపెనర్లు శుభ్‌మాన్ గిల్, రోహిత్ శర్మ ఇన్నింగ్స్ ప్రారంభించారు. అయితే స్కోరు బోర్డుపై పరుగులు లేవని కెప్టెన్ ధాటిగా ఆడే ప్రయత్నంలో అవుట్ అయ్యాడు. తర్వాత విరాట్ కోహ్లీ పరుగులు చేయకుండానే వెనుదగిరిగాడు. కానీ రోహిత్ శర్మ, శ్రేయస్ అయ్యర్ ఇన్నింగ్స్ చక్కదిద్దారు. స్థిరమైన భాగస్వామ్యాన్ని నిర్మించారు. రోహిత్ 97 బంతుల్లో 73 పరుగులు, శ్రేయస్ 77 బంతుల్లో 61 పరుగులు చేశారు. అయితే వారు ఔటైన తర్వాత, వికెట్లు చాలా త్వరత్వరగా పడిపోయాయి. డెత్ ఓవర్లలో హర్షిత్ రాణా,అక్షర్ పటేల్ ధాటిగా ఆడి జట్టు స్కోరును 264 పరుగులకు చేర్చారు. రెండో మ్యాచ్‌ను సొంతం చేసుకోవాలనే కసి భారత బౌలర్లలో ఏ కోశాన కనిపించలేదు. ప్రారంభం నుంచి బ్యాటర్లను నియంత్రించలేకపోయారు. ఆఖరులో సత్తా చాటినా కానీ అప్పటికే పరిస్థితి చేయిదాటిపోయింది. అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రానా, వాషింగ్టన్ సుందర్ తలా రెండేసి వికెట్లు తీయగా.. తెలంగాణ పోరడు మహ్మద్ సిరాజ్, అక్షర్ పటేల్ ఒక్కో వికెట్ పడగొట్టారు. మ్యాచ్‌ను కోల్పోయిన భారత్‌ను సిరీస్‌ను కూడా చేజార్చుకుంది. ఎల్లుండి జరగనున్న మూడో వన్డేలో విజయం సాధిస్తే పరువు నిలబెట్టుకున్నట్టు ఉంటుంది. మరి టీమిండయా ఏం చేస్తుందో వేచి చూడాలి.

# కీలక క్యాచ్‌లు వదిలేయడంతోనే ఓటమి

- టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్



ఆస్ట్రేలియా పర్యటనలో టీమిండియా వైఫల్యం కొనసాగుతోంది. వరుసగా రెండో మ్యాచ్‌లోనూ టీమిండియా ఓటమిపాలైంది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా అడిలైడ్ వేదికగా గురువారం జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన ఆసీస్ 2 వికెట్ల తేడాతో భారత్‌ను ఓడించింది. ఈ గెలుపుతో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0తో సిరీస్ కైవసం చేసుకుంది. అయితే కీలక క్యాచ్‌లు వదిలేయడంతోనే ఓటమిపాలయ్యామని టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తెలిపాడు. మ్యాచ్ అనంతరం అధికార బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడిన శుభ్‌మన్ గిల్.. టాస్ ఓడిపోవడం పెద్దగా ప్రభావం చూపలేదన్నాడు.మేం పోరాడే లక్ష్యాన్నే నమోదు చేశాం. కానీ కీలక క్యాచ్‌లు వదిలేస్తే ఎంత పెద్ద లక్ష్యం ఉన్నా కాపాడుకోలేం. తొలి మ్యాచ్‌లో టాస్ గెలవడం కీలకం. కానీ ఈ మ్యాచ్‌లో టాస్ అంత కీలకం కాదు. ఎందుకంటే ఇరు జట్లు 50 ఓవర్లు ఆడాయి. 15-20 ఓవర్ల తర్వాత వికెట్ సెటిల్ అయ్యింది. రోహిత్ శర్మ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. సుదీర్ఘ విరామం తర్వాత వచ్చి ఇలాంటి ఇన్నింగ్స్ ఆడటం అంత సులువు కాదు. మ్యాచ్ ఆరంభంలో పిచ్ బ్యాటింగ్‌కు సవాలుగా ఉంది. కానీ రోహిత్ అద్భుతంగా ఆడాడు. నా అభిప్రాయం ప్రకారం అతను పెద్ద ఇన్నింగ్స్‌ను చేజార్చుకున్నాడు.'అని శుభ్‌మన్ గిల్ చెప్పుకొచ్చాడు.ఈ మ్యాచ్‌లో టీమిండియా మూడు కీలక క్యాచ్‌లు నేలపాలు చేసింది. నితీష్ కుమార్ రెడ్డి బౌలింగ్‌లో 24 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద మాథ్యూ షార్ట్ ఇచ్చిన క్యాచ్‌ను అక్షర్ పటేల్ నేలపాలు చేశాడు. 55 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద వాషింగ్టన్ సుందర్ బౌలింగ్‌లో సిరాజ్ క్యాచ్ నేలపాలు చేశాడు. అర్ష్‌దీప్ సింగ్ బౌలింగ్‌లో 7 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద ట్రావిస్ హెడ్ ఇచ్చిన క్యాచ్‌ను నితీష్ కుమార్ రెడ్డి వదిలేసాడు. ఈ మూడు క్యాచ్‌లు పట్టి ఉంటే ఫలితం మరోలా ఉండేది. రెండు అవకాశాలతో మాథ్యూ షార్ట్ చెలరేగాడు. 74 పరుగులతో భారత్ పతనాన్ని శాసించాడు.

# చరిత్ర సృష్టించిన రోహిత్ శర్మ!



టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ చరిత్ర సృష్టించాడు. వన్డేల్లో ఆస్ట్రేలియా గడ్డపై ఆ జట్టుపై 1000లి పరుగులు చేసిన తొలి భారత బ్యాటర్‌గా నిలిచాడు. ఆస్ట్రేలియాతో అడిలైడ్ వేదికగా జరుగుతున్న రెండో వన్డేలో హాఫ్ సెంచరీ చేయడం ద్వారా రోహిత్ ఈ ఫీట్ సాధించాడు. ఈ జాబితాలో రోహిత్ శర్మ తర్వాత విరాట్ కోహ్లీ(802), సచిన్ టెండూల్కర్ (740), మహేంద్ర సింగ్ ధోనీ(684), శిఖర్ ధావన్(517) ఉన్నారు. కాగా రోహిత్ ఇప్పటి వరకు 275 వన్డేల్లో 11,184లి పరుగులు చేశాడు. ఇందులో 32 సెంచరీలతో పాటు 59 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అత్యధిక స్కోర్ 264. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు ఆశించిన ఆరంభం దక్కలేదు. ఒకే ఓవర్‌లో కెప్టెన్ శుభ్‌మన్ గిల్(9)తో పాటు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ(0) వెనుదిరిగాడు. బౌలింగ్‌కు అనుకూలంగా ఉన్న కండిషన్స్‌పై ఓపెనర్లు రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ తడబడ్డారు. ఆచితూచి ఆసీస్ బౌలర్లను ఎదుర్కొన్నారు. 7వ ఓవర్ తొలి బంతికి శుభ్‌మన్ గిల్(9)ను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చిన గ్జేవియర్ బార్ట్‌లెట్.. ఐదో బంతికి విరాట్ కోహ్లీని వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు. దాంతో 17 పరుగులకే టీమిండియా రెండు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. క్రీజులోకి వచ్చిన శ్రేయస్ అయ్యర్‌తో కలిసి రోహిత్ శర్మ(73) జట్టును ఆదుకున్నాడు. 74 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న రోహిత్ శర్మ.. స్టార్క్ బౌలింగ్‌లో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. దాంతో మూడో వికెట్‌కు నమోదైన 118 పరుగులు భాగస్వామ్యానికి తెరపడింది. ఇక తన 17 ఏళ్ల వన్డే క్రికెట్‌లోనే విరాట్ కోహ్లీ వరుసగా రెండు మ్యాచ్‌ల్లో డకౌటవ్వడం ఇదే తొలిసారి. సుదీర్ఘ విరామం తర్వాత బరిలోకి దిగిన విరాట్ కోహ్లీ వరుసగా రెండు మ్యాచ్‌ల్లో డకౌటవ్వడం అభిమానులను తీవ్రంగా నిరాశపర్చింది. పెర్త్ వేదికగా జరిగిన తొలి వన్డేలోనూ కోహ్లీ డకౌట్ అయిన సంగతి తెలిసిందే. ఆ మ్యాచ్‌లో క్యాచ్ ఔట్ అయిన కోహ్లీ.. తాజా మ్యాచ్‌లో ఎల్బీగా వెనుదిరిగాడు.

# శతక్కొట్టిన స్మృతి మంధాన, ప్రతికా రావల్



మహిళల వన్డే ప్రపంచకప్ 2025లో భాగంగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న కీలక మ్యాచ్‌లో టీమిండియా బ్యాటర్లు దుమ్మురేపారు. ఓపెనర్లు ప్రతికా రావల్(134 బంతుల్లో 13 ఫోర్లు, 2 సిక్స్‌లతో 122), స్మృతి మంధాన(95 బంతుల్లో 10 ఫోర్లు, 4 సిక్స్‌లతో 109) భారీ శతకాలతో చెలరేగారు. దాంతో ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత మహిళల జట్టు వర్షంతో మ్యాచ్ ఆగిపోయే సమయానికి 48 ఓవర్లలో 2 వికెట్లకు 329 పరుగులు చేసింది. జెమీమా రోడ్రిగ్స్(51 బంతుల్లో 10 ఫోర్లతో 69 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో రాణించింది. న్యూజిలాండ్ బౌలర్లలో అమెలియా కేర్, సుజీ బేట్స్ చెరో వికెట్ తీసారు. సెమీ ఫైనల్ చేరాలంటే తప్పక గెలవాల్సిన ఈ మ్యాచ్‌లో భారత బ్యాటర్లు దుమ్మురేపారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు ఓపెనర్లు స్మృతి మంధాన, ప్రతికా రావల్ అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. ఆరంభం నుంచే దూకుడుగా ఆడారు. 49 బంతుల్లో స్మృతి మంధాన హాఫ్ సెంచరీ సాధించగా.. ప్రతికా రావల్ 75 బంతుల్లో అర్ధశతకాన్ని అందుకుంది. అనంతరం మరింత ధాటిగా ఆడిన జోడీ వేగంగా పరుగులు రాబట్టింది. ముఖ్యంగా మంధాన భారీ సిక్సర్లతో విరుచుకుపడింది. 88 బంతుల్లో మంధాన శతకం సాధించగా.. ప్రతికా రావల్ 122 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకుంది. తొలి వికెట్‌కు 212 పరుగులు జోడించిన అనంతరం మంధానను సుజీ బేట్స్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చింది. క్రీజులోకి వచ్చిన జెమీమా కూడా నిలకడగా ఆడగా.. ప్రతికా రావల్‌ను అమెలియా కేర్ ఔట్ చేశాడు. దాంతో రెండో వికెట్‌కు నమోదైన 76 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. హర్మన్‌ప్రీత్ కౌర్‌తో కలిసి జెమీమా చెలరేగింది.


# విరాట్ ఖాతాలోకి చెత్త రికార్డ్



ఆస్ట్రేలియా సిరీస్‌లో భారీ అంచనాల నడుమ రీ ఎంట్రీ ఇచ్చిన టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ మరోసారి విఫలమయ్యాడు. వరుసగా రెండో మ్యాచ్‌లోనూ పరుగుల ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరాడు. దీంతో భారత్ 17 పరుగులకే 2 వికెట్లు కోల్పోయింది. ఈ క్రమంలో విరాట్ తన సుదీర్ఘ కెరీర్‌లో అత్యంత చెత్త రికార్డును మూటగట్టుకున్నాడు. అదేంటంటే ఈ సిరీస్‌లో భారీ అంచనాలతో బరిలోకి దిగిన విరాట్ పెర్త్‌లో జరిగిన తొలి వన్డేలో ఫెయిల్ అయ్యాడు. ఆ మ్యాచ్‌లో 8 బంతులు ఆడి ఒక్క పరుగు చేయకుండానే ఔట్ అయ్యాడు. ఇక రెండో వన్డేలోనైనా ఆకట్టుకుంటాడని అందరూ ఆశించారు. కానీ ఆడిలైడ్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో విరాట్ నిరాశ పర్చాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (9) స్వల్ప స్కోరుకే వెనుదిరగడంతో, జట్టు స్కోర్ 17 పరుగుల వద్ద బ్యాటింగ్‌కు వచ్చాడు. ఆసీస్ బౌలర్ జేవియర్ బార్ట్‌లెట్ వేసిన ఆరో ఓవర్లోనే భారత్‌కు రెండు షాక్‌లు తగిలాయి. తొలి బంతికి గిల్ ఔట్ కాగా, ఆరో బాల్‌కు విరాట్ పెవిలియన్‌కు చేరాడు. బ్యాటింగ్‌కు వచ్చిన నిమిషాల్లోనే కోహ్లీ ఔట్ అయ్యాడు. జేవియర్ వేసిన ఆరో ఓవర్ ఐదో బంతికి విరాట్ పరుగులేమీ చేయకుండానే %ాదీఔ%గా విరాట్ ఔట్ అయ్యాడు. దీంతో అభిమానులు మరోసారి నిరాశ చెందారు. కాగా, విరాట్ 2008లో అరంగేట్రం చేశాడు. 17ఏళ్ల కెరీర్‌లో ఇప్పటిదాకా 304 వన్డే మ్యాచ్‌ల్లో టీమ్ఇండియాకు ప్రాతినిధ్యం వహించాడు. ఈ సుదీర్ఘ వన్డే కెరీర్‌లో వరుసగా డకౌట్ అవ్వడం మాత్రం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఇంతకుముందు 2021లో అహ్మదాబాద్‌లో జరిగిన టెస్టుల్లో, %ు%20లో విరాట్ వరుసగా రెండుసార్లు డకౌట్‌గా నిలిచాడు. అయితే ఆసీస్‌తో వన్డే సిరీస్‌లో డకౌట్ అవ్వడం ఇది విరాట్‌కు రెండోసారి. ఓవరాల్‌గా అంతర్జాతీయ క్రికెట్‌లో విరాట్‌కు ఇది 40వ డకౌట్. ఈ లిస్ట్‌లో భారత మాజీ బౌలర్ జహీర్ ఖాన్ అగ్రస్థానంలో ఉన్నాడు. అతడు అన్ని ఫార్మాట్లలో కలిపి 43సార్లు డకౌట్ అయ్యాడు.ఆస్ట్రేలియాలో అడిలైడ్ మైదానం విరాట్‌కు అచ్చొచ్చిన గ్రౌండ్. ఈ గ్రౌండ్‌లో కోహ్లీ ఇప్పటిదాకా అత్యంత విజయవంతమైన విదేశీ బ్యాటర్‌గా ఉన్నాడు. అన్ని ఫార్మాట్లలో కలిపి విరాట్ అడిలైడ్‌లో 975 పరుగులు చేశాడు. ఇందులో 5 సెంచరీలు ఉండడం విశేషం. కానీ, ఈ మ్యాచ్‌తో అడిలైడ్ గ్రౌండ్‌లో తొలి డకౌట్ నమోదు చేశాడు.

# కొత్త చరిత్ర క్రియేట్ చేసిన ప్రతీక రావల్

ఐసీసీ మహిళల ప్రపంచ కప్ 2025లో భారత క్రికెట్‌లో ఒక కొత్త చరిత్ర క్రియేట్ చేసింది. యువ ఓపెనర్ ప్రతీక రావల్ న్యూజిలాండ్‌తో జరిగిన కీలక మ్యాచ్‌లో అద్భుతమైన సెంచరీ సాధించింది. ఇది ఆమె వన్డే కెరీర్‌లో రెండో సెంచరీ కాగా, ఈ వరల్డ్ కప్‌లో తొలి సెంచరీ. అంతేకాకుండా ఈ మ్యాచ్‌లో సీనియర్ ఓపెనర్ స్మృతి మంధాన కూడా సెంచరీ చేయడంతో, మహిళల ప్రపంచ కప్ చరిత్రలో ఒకే మ్యాచ్‌లో ఇద్దరు భారత ఓపెనర్లు సెంచరీలు సాధించడం ఇదే తొలిసారిగా రికార్డు అయింది. తన సెంచరీతో పాటు, ప్రతీక అత్యంత వేగంగా 1000 వన్డే పరుగులు పూర్తి చేసిన ప్రపంచ రికార్డును కూడా సమం చేసింది. నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో న్యూజిలాండ్‌తో జరిగిన ప్రపంచ కప్ మ్యాచ్‌లో యువ ఓపెనర్ ప్రతీక రావల్ తన బ్యాటింగ్‌తో అదరగొట్టింది. ఢిల్లీకి చెందిన ఈ యంగ్ బ్యాటర్, తన 23వ వన్డే ఇన్నింగ్స్‌లో 120 బంతులు ఎదుర్కొని తన కెరీర్‌లో రెండో సెంచరీని నమోదు చేసింది. ఈ టోర్నమెంట్‌లో రెండవసారి 50 పరుగుల మార్కును దాటిన ప్రతీక, ఈసారి దాన్ని సెంచరీగా మలచడంలో సఫలమైంది. ఈ మ్యాచ్‌లో ప్రతీక, సీనియర్ ఓపెనర్ స్మృతి మంధానతో కలిసి డబుల్ సెంచరీ భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. మంధాన సెంచరీ తర్వాత అవుట్ అయినా, ప్రతీక తన సెంచరీని పూర్తి చేసుకుని జట్టుకు మంచి స్కోరు అందించడంలో కీలకమైంది. ప్రతీక సెంచరీ చేయడంతో భారత క్రికెట్‌లో ఒక అరుదైన రికార్డు నమోదైంది.కానీ, భారత్ తరఫున ఒకే మ్యాచ్‌లో ఇద్దరు ఓపెనర్లు సెంచరీలు సాధించడం ఇదే మొదటిసారి. మంధాన, ప్రతీక ఈ అరుదైన ఘనతను సాధించారు. సెంచరీతో పాటు, ప్రతీక తన వన్డే కెరీర్‌లో అత్యంత వేగంగా 1000 పరుగులు పూర్తి చేసి ప్రపంచ రికార్డును కూడా సమం చేసింది. ప్రతీక రావల్ కేవలం 23 ఇన్నింగ్స్‌లలోనే 1000 వన్డే పరుగులు పూర్తి చేసింది. ఆస్ట్రేలియా మాజీ బ్యాటర్ లిండ్సే రీలర్ పేరిట ఉన్న ఈ ప్రపంచ రికార్డును ప్రతీక సమం చేసింది. ఈ యువ బ్యాటర్ రాబోయే మ్యాచ్‌లలో కూడా ఇదే ఫామ్‌ను కొనసాగించాలని భారత అభిమానులు ఆశిస్తున్నారు.



## కేథార్‌నాథ్ ఆలయాన్ని సందర్శించిన సారాఅలీఖాన్

బాలీవుడ్ నటి సారా అలీ ఖాన్ మరోసారి ఉత్తరాఖండ్‌లోని పవిత్ర కేదార్‌నాథ్ ఆలయాన్ని దర్శించుకున్నారు. తాజాగా దర్శనం చేసుకున్న తర్వాత, ఆ దేవాలయంతో తనకున్న బలమైన, లోతైన అనుబంధం గురించి ఆమె సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. నేను మొదటిసారిగా కెమెరా ముందు నిలబడింది ఈ పవిత్ర భూమిలోనే. నా మొదటి సినిమా జ్ఞాపకాలు, అపారమైన భక్తి ఈ ప్రదేశంతో ముడిపడి ఉన్నాయి. అందుకే ప్రతిసారీ ఇక్కడికి రావడం నాకు చాలా ప్రత్యేకమైన అనుభూతిని ఇస్తుంది అని సారా తెలిపారు. సారా అలీ ఖాన్ తరచుగా కేదార్‌నాథ్‌ను సందర్శిస్తూ, ఆ అనుభూతులను అభిమానులతో పంచుకుంటూ ఉంటారు. హిందూ దేవాలయాలను సందర్శించడం, సంప్రదాయాలను గౌరవించడం పట్ల ఆమె చూపించే ఆసక్తిని నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. సినిమాల విషయానికి వస్తే.. ఈ ఏడాది స్కై ఫోర్స్, మెట్రో ఇన్ డీనో సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన సారా ప్రస్తుతం పతి పత్ని ఔర్ దో వో అనే చిత్రంలో నటిస్తుంది.

# 25న ది గర్ల్‌ఫ్రెండ్ ట్రైలర్!




ఈ యేడాది రశ్మిక వ్యక్తిగత జీవితంలోనూ, వృత్తి జీవితంలోనూ సమ్ థింగ్ స్పెషల్. చిరకాలంగా ప్రేమించుకుంటున్న విజయ్ దేవరకొండ, రశ్మిక వివాహ నిశ్చితార్థం ఇదే యేడాది జరిగింది. అలానే యేడాది ప్రారంభంలో విడుదలైన 'ఛావా' భారీ విజయాన్ని అందుకుని, రశ్మిక సత్తాను జాతీయ స్థాయిలో మరోసారి నిరూపించింది. అయితే ఆ తర్వాత వచ్చిన 'సికిందర్, కుబేర, థామా' చిత్రాలు ఆశించిన విజయాన్ని అందుకోవడంలో విఫలమయ్యాయి. దాంతో పెద్దంత బజ్ క్రియేట్ చేసిన 'ది గర్ల్ ఫ్రెండ్'పై ఇప్పుడు అందరూ దృష్టి పెట్టారు. కంటెంట్ ప్రధానంగా నటుడు రాహుల్ రవీంద్రన్ తెరకెక్కించిన ఈ సినిమా నవంబర్ 7న పాన్ ఇండియా భాషల్లో విడుదల కాబోతోంది. దీనికి ముందు ఈ నెల 25న థియేట్రికల్ ట్రైలర్ రానుంది. దీక్షిత్ శెట్టి హీరోగా నటించిన 'ది గర్ల్ ఫ్రెండ్' మూవీని అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్ పై నిర్మించారు. ఈ బ్యూటిఫుల్ లవ్ స్టోరీ ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాకుండా ఆలోచింప చేస్తుందని నిర్మాతలు ధీరజ్ మొగిలినేని, విద్యా కొప్పినీడి చెబుతున్నారు. హేషమ్ అబ్దుల్ వహాబ్ స్వరాలు సమకూర్చిన 'ది గర్ల్ ఫ్రెండ్'లోని కొన్ని పాటలు ఇప్పటికే విడుదలై శ్రోతలను ఆకట్టుకుంటున్నాయి.

# ఆశా మేరీపై ఎన్నో ఆశలు!



కొన్ని సినిమాల్లో హీరో హీరోయిన్ల క్యారెక్టర్ల కంటే కూడా ఇంకొందరు చేసే పాత్రలే సినిమాపై ఆసక్తిని పెంచుతాయి. ఇప్పుడలాంటి సిట్యుయేషన్సే ఏర్పడ్డాయి. ప్రియదర్శి, ఆనంది ప్రధాన పాత్రల్లో వస్తోన్న ప్రేమంటే సినిమాలో నటి, యాంకర్ సుమ కీలక పాత్రలో కనిపించనున్నారు. కామెడీ ప్రధానంగా వస్తోన్న ఈ మూవీలో సుమ క్యారెక్టర్ నవ్వుల్ని పూయించడమే కాకుండా ఆడియన్స్ ను అలరించడం ఖాయమనే అనిపిస్తోంది. ఎంతమంది వచ్చినా ఆమె ప్లేస్ మారలేదు తెలుగు ఆడియన్స్ అందరికీ సుమ పరిచయస్తురాలే. కేవలం యాంకర్ గా మాత్రమే కాకుండా సినిమాల్లో తన కామెడీ టైమింగ్ తో అభిమానులను అలరిస్తూ వస్తున్నారు సుమ. ఇండస్ట్రీలోకి ఎంతోమంది కొత్త యాంకర్లు వస్తున్నప్పటికీ, సుమ స్థానం మాత్రం చెక్కు చెదరలేదు. ఇప్పటికీ పెద్ద సినిమాల ఈవెంట్ అంటే దానికి హోస్ట్ గా సుమ నే ఉంటారు. తన కామెడీ టైమింగ్ తో ఆడియన్స్ ను ఎట్రాక్ట్ చేస్తూ ఎంతో హుందాగా ఈవెంట్స్ ను హోస్ట్ చేస్తుంటారు సుమ. జయమ్మ పంచాయితీలో ఆఖరిగా కనిపించిన సుమ అలాంటి సుమ ఆఖరిగా జయమ్మ పంచాయితీ అనే సినిమాలో నటించారు ఆ సినిమా ఆడకపోయినా, సుమ తన యాక్టింగ్ తో ఆడియన్స్ ను ఆకట్టుకున్నారు. ఆ సినిమాలో ఎంతో నేచురల్ ఎమోషన్స్ తో సుమ నటించిన తీరు, దానికి కామెడీని జోడించిన విధానం అందరినీ ఎట్రాక్ట్ చేసింది. ఇప్పుడు సుమ, నవనీత్ శ్రీరామ్ దర్శకుడిగా పరిచయమవుతూ వస్తోన్న ప్రేమంటే అనే రొమాంటిక్ థ్రిల్లర్ లో కీలక పాత్రలో కనిపించనున్నారు. పోలీస్ పాత్రలో సుమ మొదటి నుంచే ఈ సినిమాకు మంచి బజ్ ఉంది. సినిమా ముహూర్తానికి రానా క్లాప్ కొట్టడం, సందీప్ రెడ్డి వంగా కెమెరా స్విచ్ఛాన్ చేయడంతో పూజా కార్యక్రమాల నుంచే ప్రేమంటే అందరి దృష్టినీ ఆకర్షించింది. అయితే ఈ సినిమాలో సుమ ఆశా మేరీ అనే పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. ఫస్ట్ లుక్ పోస్టర్ లో సుమ పోలీస్ యూనిఫాంలో అందరి దృష్టినీ ఆకర్షించారు. సినిమాలో హైలైట్ గా సుమ సీన్స్ అయితే ఈ సినిమాలో సుమ క్యారెక్టర్ పోలీస్ అయినప్పటికీ ఆమె తన వృత్తి రీత్యా పెద్దగా స్ట్రిక్ట్ ఆఫీసరేమీ కాదు. పోలీసు క్యారెక్టర్ లో కూడా సుమ కామెడీ చేస్తూ కనిపించనున్నారని ఆల్రెడీ రిలీజైన కంటెంట్ చూస్తుంటే క్లారిటీ వస్తోంది. పోలీస్ ఆఫీసర్ పాత్రలో సుమ ఎలాంటి కామెడీ చేసి అలరించనున్నారో అని చూడ్డానికి ఆడియన్స్ ఎంతో ఎగ్జైటింగ్ గా ఉన్నారు. సినిమాలో ప్రియదర్శి, ఆనంది లీడ్ రోల్స్ చేసినప్పటికీ ప్రేమంటే లో సుమ నటించిన కొన్ని సీన్స్ సినిమా మొత్తానికే హైలైట్ గా నిలిచాయని, ఆమె పాత్రపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు చిత్ర మేకర్స్. మరి ఆశా మేరీ ఆడియన్స్ ను ఏ మేర అలరించి, ఆకట్టుకుంటుందో చూడాలి.

# మెహరీన్ మెరుపులు


టాలీవుడ్ యంగ్ బ్యూటీ మెహ్రీన్ ఫిర్జాదా గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు టాలీవుడ్‌లో చాలా సినిమాలే చేసింది కానీ స్టార్ హీరోయిన్‌గా మాత్రం గుర్తింపు సంపాదించుకోలేకపోయింది. ప్రస్తుతం ఈ చిన్నది అడపాదడపా సినిమాలు చేస్తూ కెరీర్ కొనసాగిస్తుంది. ముఖ్యంగా ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు బాలీవుడ్ పై ఫోకస్ పెట్టి అక్కడ ఫుల్ బిజీ అయిపోతుంది. మెహ్రీన్ ఫిర్జాదా, 2016లో వచ్చిన కృష్ణగాడి వీర ప్రేమగాథ సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది, తన ఫస్ట్ సినిమాతోనే అందం, అభినయంతో అందరినీ ఆకట్టుకుంది. తన క్యూట్ క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్‌తో అందరినీ తనవైపు లాక్కుంది. ఆ తర్వాత ఫిల్లౌరీ అనే హిందీ సినిమాతో బాలీవుడ్‌లోకి అడుగు పెట్టింది. ఇక ఈ సినిమా తర్వాత మెహ్రీన్‌కు వరసగా ఆఫర్స్ క్యూ కట్టాయి. దీంతో వరస సినిమాలతో ఫుల్ బిజీ అవుతుంది, స్టార్ హీరోయిన్‌గా సత్తా చాటుతుందని అందరూ అనుకున్నారు. కానీ ఎవరూ ఊహించని విధంగా ఈ ముద్దుగుమ్మ కెరీర్ డౌన్ ఫాలోఅయ్యింది. మొదటి సినిమా సూపర్ హిట్ అందుకుంది. తర్వాత చేసిన సినిమాల్లో చాలా వరకు ఫ్లాప్ అయ్యాయి. మహానుభావుడు, ఎఫ్2, ఎఫ్3 వంటివి మాత్రమే ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇక ఈ ముద్దుగుమ్మ నటించిన సినిమాలు ఫ్లాప్ కావడంతో ఈ ముద్దుగుమ్మకు కూడా ఆపర్స్ రావడమే కరువైపోయింది. దీంతో ఈ బ్యూటీ బాలీవుడ్ పై ఫోకస్ పెట్టి అక్కడ సినిమాలు చేయడానికి రెడీ అవుతున్నట్లు ఇండస్ట్రీలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది, తాజాగా గ్రీన్ కలర్ శారీలో అందంగా ముస్తాబై, తన అంద చందాలతో అందరి మనసు దోచేస్తుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.



# సంక్రాంతి రేసులోకి 'రాజాసాబ్'

## ప్రభాస్ బర్త్‌డే సందర్భంగా కలర్‌ఫుల్ పోస్టర్

బాహుబలి, బాహుబలి-2 చిత్రాలు సాధించిన భారీ విజయాలతో పాన్ ఇండియా స్టార్‌గా ఎదిగిన ప్రభాస్ ఆ తరువాత ఏ సినిమా చేసిన ఇండియా లెవల్‌లో ఆ చిత్రంపై అందరి అటెన్షన్ ఉంటుంది. ఇటీవల 'కల్కి..'తో మరో సక్సెస్‌ను తన ఖాతాలో వేసుకున్న ప్రభాస్ ప్రస్తుతం 'రాజాసాబ్' చిత్రంతో పాటు 'ఫౌజీ' చిత్రాల షూటింగ్‌లతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. కాగా అక్టోబర్ 23న గురువారం ఈ రెబల్‌స్టార్ పుట్టినరోజు సందర్భంగా 'రాజాసాబ్'నుంచి కొత్త పోస్టర్‌ను రిలీజ్ చేయడంతో పాటు చిత్రాన్ని జనవరి 9న సంక్రాంతి రేసులో విడుదల చేస్తున్నట్లుగా మరోసారి కన్‌ఫర్మ్ చేశారు మేకర్స్. ఈ పోస్టర్ కలర్‌ఫుల్‌గా చూడగానే ఆకట్టుకునే విధంగా ఉంది. మేళతాళాలతో ప్రభాస్‌ను ఊరి ప్రజలు ఆహ్వానిస్తున్నట్లు ఉన్న ఈ పోస్టర్‌ను చూసి ప్రభాస్ ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. మారుతి దర్శకత్వంలో పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటీవల విడుదలైన టీజర్‌కు కూడా మంచి రెస్పాన్స్ రావడంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్స్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి తమన్ సంగీతాన్ని అందిస్తున్నారు. హారర్ కామెడి నేపథ్యంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రం దాదాపు చిత్రీకరణ పూర్తిచేసుకుంది. ఇటీవల యూరప్‌లో చివరి షెడ్యూల్‌ను పూర్తిచేసుకుందని తెలిసింది. ఇక 2026 సంక్రాంతికి 'రాజాసాబ్'తో పాటు మెగాస్టార్ చిరంజీవి 'మన శంకర వరప్రసాద్ గారు', నవీన్ పొలిశెట్టి 'అనగనగా ఒకరాజు', రవితేజ 'ఆర్‌టీ 76' సినిమాలు కూడా విడుదల కాబోతున్నాయి.




# మెగా అభిమానులకు తీపి కబురు..
# మళ్లీ తండ్రి కాబోతున్న రామ్ చరణ్?



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, ఉపాసన కొణిదెల దంపతుల ఇంట మరోసారి సంతోషం వెల్లివిరిసింది. ఉపాసన రెండోసారి గర్భం దాల్చినట్లు తెలుస్తోంది. ఈ శుభవార్తను ఆమె స్వయంగా సోషల్ మీడియా వేదికగా పంచుకోవడంతో మెగా అభిమానులు ఆనందంలో మునిగిపోయారు. ఇటీవల దీపావళి పండుగ సందర్భంగా తన నివాసంలో జరిగిన వేడుకలకు సంబంధించిన ఒక వీడియోను ఉపాసన పంచుకున్నారు. ఆ వీడియో ద్వారా తాను గర్భవతిననే విషయాన్ని ఆమె సూచనప్రాయంగా వెల్లడించారు. ఈ వార్త బయటకు వచ్చిన కొన్ని రోజులకే, ఆమె కోసం కుటుంబ సభ్యులు సీమంతం వేడుకను ఘనంగా నిర్వహించినట్లు సమాచారం. ఈ కార్యక్రమం అత్యంత సన్నిహితుల సమక్షంలో జరిగినట్టు తెలుస్తోంది. ఈ వేడుకకు మెగా కుటుంబ సభ్యులతో పాటు ఉపాసన తల్లిదండ్రులు, కామినేని కుటుంబ సభ్యులు హాజరయ్యారు. పవర్ స్టార్ పవన్ కల్యాణ్ అర్ధాంగి అన్నా లెజినోవాతో పాటు పలువురు టాలీవుడ్ ప్రముఖులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని ఉపాసన దంపతులను ఆశీర్వదించారు. ప్రస్తుతం ఈ సీమంతం వేడుకకు సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఇది చూసిన అభిమానులు, నెటిజన్లు రామ్ చరణ్, ఉపాసన దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.